
Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం, ఫిబ్రవరి 6, 2025 | సంపుటి - 20 | సంచిక 131 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం



## పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ



ప్రయాగ్‌రాజ్ : అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. 2లో

# కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు..

**మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు**

**సర్వేను పారదర్శకంగా.. శాస్త్రీయంగా నిర్వహించాం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో కోరారు. ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు. 'కులగణన సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటికెళ్లి వివరాలను సేకరించాం. ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించాం. అయినా.. కొందరు పనిగట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అని విమర్శించారు. 'అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను అశాస్త్రీయంగా నిర్వహించింది. మిగతా 2లో



# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

**కోటి రూపాయాల నజరానా ప్రకటన**

హైదరాబాద్ : క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

# ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్



## 8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఈసీ

### సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు



**క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు**

**ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సమా పలువురు ప్రముఖులు**

**మూడు ఆప్ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి**

న్యూఢిల్లీ : పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. 2లో

**దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమ తించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.**

# న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే


**అన్ని సర్వేల్లోనూ బిజెపికే మొగ్గు**

**ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు**

న్యూఢిల్లీ : న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది.కానీ చాణక్య స్టాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. మిగతా 2లో

# మళ్లీ స్పీడ్ పెంచిన హైడ్రా

**ఔటర్‌రింగ్‌రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత**



హైదరాబాద్ :

కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. మిగతా 2లో

# బంగారం ధరలు పరుగు

**రోజువారీగా వరుసగా పెరుగుదల**

**ధర 86,240 రూపాయలకు చేరిక**



న్యూఢిల్లీ : బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బీసీ కులగణనపై బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి

**బీసీలకు గత ప్రభుత్వం చేసిందేమీ లేదు**

**బీఆర్ఎస్ పార్టీ వాకౌట్ చేసి బీసీలను అవమానించింది**

**కులగణన రాహుల్ ఆలోచన.. సీఎం రేవంత్ రెడ్డి ఆచరణ**

**గాంధీ భవన్‌లో మీడియాతో మంత్రి కొండా సురేఖ**



హైదరాబాద్ : ఎన్నో ఏండ్లుగా అన్యాయానికి గురవుతున్న రాష్ట్రంలోని 56 శాతం బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని సంకల్పించిందని, బీసీ కుల గణనపై జరిగే కుట్రలను తిప్పి కొట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. బీసీలకు బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని, అసెంబ్లీలో, శాసన మండలిలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేసి బీసీలను అవమానించారని మండిపడ్డారు. కులగణన రాహుల్ గాంధీ ఆలోచన అని, దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో సాధ్యం చేసి చరిత్రను సృష్టించారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వే – 2024 ప్రకటన ఇటీవల ప్రవేశపెట్టిన సందర్భంగా పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకరయ్య, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషంతో కలిసి కొండా సురేఖ విలేకరులతో మాట్లాడారు. మిగతా 2లో

# రాష్ట్రపతి పట్ల సోనియా వ్యాఖ్యలు

**ప్రివేలజ్ నోటీసు ఇచ్చిన 21మంది ఎంపిలు**


**బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.**



న్యూఢిల్లీ : బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహించలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన 2లో

# నేడు ఎపి కేబినేట్ భేటీ

**బడ్జెట్ సమావేశాలు పలు సమస్యలపై చర్చ**



అమరావతి : ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కేబినేట్ మీటింగ్‌కు హాజరు అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 2లో

**ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతో పాటు పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు.**

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# బంగారం ధరలు పరుగు

గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి. జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా




కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు.

# నేరస్థుల్లా సంకెళ్లు వేసి పంపడం అవమానం

### ఇది భారతదేశ ప్రతిష్టకు భంగకరం

### భారతీయులను వెనక్కి పంపించడంపై కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ : అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నవిషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. అక్కడి భారతీయుల చేతికి సంకెళ్లు వేసి..వారిని నేరస్థులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవర్ ఖేడా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. 2013లో న్యూయార్క్‌లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి..అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తించినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని కలవడానికి అప్పటి యూపీఏ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు. యూఎస్ ఎంబసీకి ఇచ్చిన అనేక ప్రోత్సాహకాలను భారత్ ఉపసంహరించుకుందని పేర్కొన్నారు. కాగా అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులను తీసుకువస్తున్న ఈ విమానం మొదటిది కాదని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. వాస్తవాలు బయటకు రాకుండా భాజపా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా 1100 మంది భారత అక్రమ వలసదారులను అమెరికా నుంచి బహిష్కరించారని..కానీ వారి వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. 2022 నాటికి యూఎస్‌లో 725,000 మంది భారతీయ అక్రమ వలసదారులు ఉన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయని చెప్పారు. అక్రమవలసదారులపై మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడ అక్రమంగా ఉంటున్న విదేశీ వలసదారులను స్వదేశాలకు పంపుతున్నారు.

# కుల గణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు..

పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసింది. సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేకపోయారు. శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు. ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు. అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం ఎంత వరకు సమంజసం' అంటూ ప్రశ్నించారు. 'ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికీ.. ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే. మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం. రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్‌ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని స్పష్టం చేశారు. 'రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం. కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధిని నిరూపించుకుంటాం. మరి.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా..?' అంటూ ప్రశ్నించారు. 'రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశాం. అందులో కుల గణన కూడా ఒకటి. అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నా. మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు' అని ప్రతిపక్షాలకు సూచించారు.

# న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే

70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.

# రాష్ట్రపతి పట్ల సోనియా వ్యాఖ్యలు

మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది. వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్ము ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..' రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్' అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది. సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది. సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ముతారు.. ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియకపోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోదయోగ్యం కానివి.. అంటూ పేర్కొంది. కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు. జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్ము గిరిజన సమాజం నుంచి వచ్చారని? అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశ్య పూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది. అధిర్ రంజన్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది.. అతని ప్రకటన గిరిజన సమాజంలోని అత్యున్నత స్థాయి మహిళను అవమానించిందని పేర్కొంది. అయితే, చౌదరి తన పేలవమైన హిందీని ఉటంకిస్తూ క్షమాపణలు చెప్పారు.. కానీ అతని నేపథ్యం కారణంగా కాంగ్రెస్ ఇలా తరచూ చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి..

# ఎల్బీనగరలో ప్రమాదం

### సెల్లార్ తవ్వుతుండగా పైనుంచి పడ్డ మట్టిదిబ్బలు

### అక్కడికక్కడే ముగ్గురి మృతి... మృతులంతా బిహార్ వాసులుగా గుర్తింపు

హైదరాబాద్ : నగరంలోని ఎల్బీనగర్‌లో సెల్లార్ తవ్వకాల్లో అపశృతి చోటు చేసుకుంది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కుప్పకూలాయి. ఈ క్రమంలో మట్టిదిబ్బలు పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టిదిబ్బల కింద నుంచి మూడు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే రెండు గంటల పాటు శ్రమించిన తర్వాత అతికష్టం మీద మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతి చెందిన ముగ్గురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు వీరయ్య, వాసు, రాములుగా తెలుస్తోంది. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఒక్కసారిగా సెల్లార్‌లో మట్టిదిబ్బలు కూలి పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతుల్లో ఇద్దరు తండ్రీ, కొడుకులు ఉన్నట్లు గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో పనిచేసే ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. అయితే సెల్లార్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెల్లార్ తవ్వే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలంగా ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో పెద్ద ఎత్తున సెల్లార్ కోసం తవ్వకాలు చేపట్టారు. రాత్రి సమయంలో పెద్ద ఎత్తున పేలుళ్లు జరుపుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోని పరిస్థితి. ఈ సెల్లార్లన్నీ కూడా 40 అడుగుల లోతులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున సెల్లార్ల తవ్వకం చేస్తున్నప్పటికీ కూడా జీహెచ్ఎంసీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించారని.. జీహెచ్ఎంసీ అధికారులు పర్మిషన్లు ఇవ్వడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

### సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేతలు

హైదరాబాద్ : ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను కలిసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం సాహసోపేత నిర్ణయంగా ప్రకటించారు. అందుకు ఎస్సీలు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణ అంశానికి త్వరలో చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా ఉం డేందుకు వీలుగా చట్టబద్ద్ధత దోహదం చే స్తుందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోని ఉప కులాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన క్రిమిలేయర్‌ను తిరస్కరించినట్లు సిఎం చెప్పారు. మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రకటన చేశారు. వర్గీకరణకు మద్దతు ప్రకటించిన అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ కులగణనపై బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి

గత కొన్ని దశాబ్ధాలుగా రాష్ట్రంలో బీసీల సంఖ్య పెరుగుతున్నా, సామాజిక న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలను గత ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమస్యను తీర్చేందుకే తమ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీల కుల గణన చేపట్టినట్టు చెప్పారు. అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనతో కుల గణన చేశామన్నారు. కుల గణనకి సంబంధించిన స్టేట్ మెంట్ మీదనే అసెంబ్లీ, శాసనమండలిలో తమ ప్రభుత్వం డిస్కసన్‌కు అనుమతి ఇచ్చినట్టు చెప్పాఆరు. ఇంత కీలకమైన అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ చట్టసభ సభ్యులు సమావేశాల మధ్యలోనే వెళ్లిపోవడంతో సరికాదు అన్నారు. ఈ చర్య ద్వారా వారికి బీసీలపై ప్రేమ ఎంత ఉందో అర్థం అవుతుందని సురేఖ గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీల కోసం ఏమైనా చేశారా? అని ప్రశ్నించారు. కనీసం వారు చేసిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ అయినా బయట పెట్టారా? అని నిలదీశారు. తమ ప్రభుత్వం బీసీల కోసం చేస్తున్న కృషిని పక్కదారి పట్టించేందుకు, బీఆర్ఎస్ తన సోషల్ మీడియా వేదికల ద్వారా కుల గణన పై నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, కుల గణన అమలును అడ్డుకుంటే బీసీలకే నష్టమని సురేఖ అభిప్రాయపడ్డారు. తాను రెండు కులాల ప్రతినిధిగా చెప్తున్నానని, కుల గణన ఒక చరిత్ర అని వ్యాఖ్యానించారు.

# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.::

# ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

ఈశాన్య ఢిల్లీలోని ఖీబాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# గచ్చీబౌలిలో బెంగాలీ యువతి ఆత్మహత్య

హైదరాబాద్ : హాస్టల్ భవనం పై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సిటిలోని గచ్చిబౌలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రితోజీ బసు (22) అనే యువతి.. గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటోంది. బుధవారం హాస్టల్ బిల్డింగ్ పైకి ఎక్కి అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బలవంతంగా ఉద్యోగాలు పెరికివేస్తున్న ట్రంప్

### జాతీయ భద్రతతో కూడుకున్న సంస్థలకూ చోటు

### సిఐఎలో వ్యతిరేకులపై ట్రంప్ కొరడా

వాషింగ్టన్ : ఇటీవల ట్రంప్ ప్రకటించిన ప్యాకేజీలో భాగంగా ఉద్యోగం వదులుకుంటే వారికి 8 నెలల జీతాన్ని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి మంగళవారం వరకు గడువు ఉంచారు. కానీ, ఈ ఆఫర్‌లో జాతీయభద్రతతో సంబంధం ఉన్న సంస్థలను నాడు చేర్చలేదు. కానీ, కొత్త సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ మాత్రం ఈ ఆఫర్‌లో సీఐఏ కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఈ ఆఫర్‌ను ఉద్యోగులకు తెలియజేశారా, లేదా అన్నదానిపైనా, అలాగే ఎవరెవరికి వర్తిస్తాయనే అంశాలపైనా స్పష్టత లేదు. ఈ క్రమంలో తనను ఇబ్బందిపెట్టిన డీప్‌స్టేట్‌ను ఏమాత్రం సహించనని గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన వాస్తవరూపం దాలుస్తోంది. ఏకంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌కు గుండెకాయ వంటి సీఐఏపై ట్రంప్ కొరడా ఝుళిపించారు. ఆ సంస్థలోని ఉద్యోగులకు బైఅవుట్ ఆఫర్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ విషయంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు సీఎన్ఎన్‌కు వివరాలు వెల్లడించారు. అమెరికాలో ప్రభుత్వోద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు ట్రంప్ కార్యవర్గం చేస్తున్న ప్రయత్నాల్లో ఇది కూడా ఒకటి. ఈవిషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. గత వారం అమెరికాలోని ది ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్‌లోని కొందరు ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో భాగం కావాలని మార్గదర్శకాలు వెళ్లినట్లు సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. సీఏఐలోని కొందరు కీలక ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు డీప్‌స్టేట్‌లో భాగమయ్యారని ట్రంప్, ఆయన సన్నిహితులు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నారు. దీనికితోడు సీఐఏ సమాచార సేకరణ, విశ్లేషణలో కొన్ని విభాగాలు భారీగా ఖర్చు చేస్తున్నాయని కూడా భావిస్తున్నారు. మొత్తం అమెరికాలోనే ప్రభుత్వ ఉద్యోగులను తగ్గించేందుకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి గత నెల ఒక మెమో వెలువడింది. ఈమేరకు ఒక ఈ-మెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు దీనిపై ఓ నిర్ణయానికి రావాలని అందులో వెల్లడించారు.

# రేవంత్ సర్కార్‌లో బీసీవర్గాలకు అవమానాలే...

- దేశ సంపద సృష్టికి బీసీ సామాజికవర్గాలే కీలకమైనవి
- కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో జనాబా లెక్కలే చూపిండ్లు
- బీసీ..ఎస్సీలను తక్కువ...ఓసీలను పెంచి చూపుతాండ్లు
- రిజర్వేషన్‌లతో సమాన హక్కుల కోసమే కుటిల ప్రయత్నాలు
- మంథని కేంద్రంగా తయారైన మానీఫెస్టో దేశానికే మచ్చ
- ఫిబ్రవరి 04ను బీసీ వర్గాలకు చీకటి రోజుగా గుర్తించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 04:** 78 ఏండ్ల స్వాతంత్ర్యం అనంతరం దేశానికి వెన్నెముఖలాంటి బీసీ సామాజికవర్గాలకు రేవంత్ సర్కార్‌లో అవమానాలే దక్కుతున్నాయని, సీఎం రేవంత్ నిర్ణయం బీసీ వర్గాలను అపహాస్యం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పిస్తామని మోసం చేయడంతో పాటు బీసీల సంఖ్యను తగ్గించి అసెంబ్లీలో ఎలాంటి చట్టబద్ధత కల్పించకుండా కులగణన నివేదిక ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గాంధీచౌక్‌లో నల్లబ్యాడ్జీలను నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుదూ దేశంలో ఏ ఉత్పత్తి జరుగాలన్న అది బీసీ వర్గాలతోనే సాధ్యమవుతుందని, ఉత్పత్తి కులాలుగా పేరున్న బీసీ సామాజికవర్గాలే దేశ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి బీసీల పట్ల రేవంత్ సర్కార్ నిర్ణయం సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్‌ను ఎన్నికల మానీఫెస్టోలో గొప్పగా చెప్పి 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పి కులగణన చేసి కేవలం జనబా లెక్కలు చెప్పి చేతులు దులుపుకున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన జనాబా లెక్కలు 2014కంటే తక్కువ చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలు,ఎస్సీల సంఖ్యను చూపించి ఓసీల సంఖ్య పెంచి చూపించారని, ఈడబ్ల్యూసీలో ఓసీలకు సమాన హక్కులు రావడానికి రిజర్వేషన్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఆనాడు నెహ్రూ కాంగ్రెస్ పార్టీ సమయంలో తరహాలో కులాలను విడగొట్టినం ఈ కులాలు ఒక్కటి కావు విడిపోయి ఉన్నరు వీళ్లలో ఇక చైతన్యం రాదనే అహంకారంతోనే సీఎం నిండు అసెంబ్లీలో రిపోర్ట్‌ను ప్రవేశపెట్టి బీసీ వర్గాలను అవమానించారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చేయించిన కులగనణ సర్వే పత్రాలను ఈనాడు కొన్ని ప్రాంతాల్లో బీసీ వర్గాలు చించిపడవేశాయని, బీసీల్లో చైతన్యం వచ్చిందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎప్పుడు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినా ఇటు ప్రజాస్వామ్యాన్ని అటు రాజ్యాంగాన్ని అవమానపరుస్తుందని, ఆనాడు స్వయంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చింది కూడా కాంగ్రెస పార్టీనే అని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అంటే కాంగ్రెస్ పార్టీకి నచ్చదన్నారు. ఎన్నికల మానీఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా బావించే దేశంలో మంథని కేంద్రంగా మంథని ఎమ్మెల్యే మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా తయారు చేసిన మానీఫెస్టో దేశానికి మచ్చగా మారిందని, మంథని ఎమ్మెల్యే నాయకత్వంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుండగా తాజాగా కులగణన కూడా ఖూనీ అయిందన్నారు. హడావుడిగా ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనతోనే సీఎం అసెంబ్లీలో కులాల గురించి చర్చ పెట్టి వెళ్లిపోయాడని ఆయన అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఆయన అన్నారు.రాహుల్ గాంధీ ఎన్ని రాజ్యాంగం బుక్కులు పట్టుకుని తిరిగినా కాంగ్రెస పార్టీని ఈ సమాజం నమ్మదని, బీసీ వర్గాలను అవమానిస్తూ అసెంబ్లీలో కులగనణ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 04ను చీకటి రోజుగా గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శెంకషి.రవీందర్, సెంటనారీ కాలనీ టౌన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కాపుర బోయిన భాస్కర్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ప్రసాద్, మేడ గోని రాజన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో 100 శాతం ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధి కారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఫస్ట్ , సెకండ్ ఎ న్ సి సబ్ సెంటర్ లోనే అందించాలని డెలివరీ కి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ ఉన్న వారిని ఫిబ్రవరి నెల ఆఖరి వరకు పూర్తిగా గుర్తించి వైద్యం అందించాలని, షుగర్ పేషెంట్లను మానేటరింగ్ చేసి వారికి కావాల్సిన వైద్యం, మందులు అందించాలని అన్నారు. టీబీ పరీక్షలకు సంబంధించి 100 రోజుల ప్రణాళికను తయారు చేసుకోవాలని తెమడ పరీక్ష నిర్వహించిన తరువాత రిపోర్ట్ తొందరగా అందే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణం పూర్తయిన పల్లె దావఖానాలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రతిరోజు సబ్ సెంటర్, పల్లె దావఖానాలను తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నక్సలైట్లను ఎదురించి సిద్ధాంతంకోసం పనిచేసిన కాషాయవాదులు

- కార్యకర్తల త్యాగ ఫలితమే ఈనాటి బిజెపి - జిల్లాలో పునర్వైభవస్థితిని సాధిస్తాం
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బిజెపిలో పనిచేస్తే చంపుతామని నక్సలైట్లు కొట్టిన దెబ్బలు తట్టుకొని కూడా సిద్దాంతమే ఊపిరిగా పనిచేసిన కార్యకర్తల త్యాగఫలితమే ఈనాటి అత్యున్నతస్థితికి కారణమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం కర్రె సంజీవరెడ్డి తొలిసారి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, 30యేళ్ళుగా పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి, నిబద్దతతో పనిచేసి జిల్లా అధ్యక్షుడిగా సంజీవరెడ్డి బాద్యతలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. జాతీయపార్టీ బాద్యతలు మోయడం సామాన్యమైన విషయం కాదని, సమర్ధవంతంగా పనిచేసి కార్యకర్తలకు, ప్రజలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉంటుందని గుజ్జుల మార్గదర్శనం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఆయన, ప్రతీ కార్యకర్త ప్రజాప్రతినిధిగా గెలిచి ప్రజలకు, దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా బిజెపిని కోరుకుంటున్నారని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కార్యకర్త వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నివేళలా కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ ఎదుగుదలకు పాటు పడాలని గుజ్జుల కోరారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాద్యతలను అప్పగించిన పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానని, జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో కమలం జెండాను ఎగురవేసేలా ప్రణాళికలు చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ, పట్టాబద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమయ్యిందని, జిల్లాలో పెద్దమొత్తంలో మెజారిటీ తీసుకువస్తామని సంజీవరెడ్డి పేర్కొన్నారు. త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి సమావేశం జరపనున్నట్లు ఆయన వివరించారు. వర్గపోరును ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, అందరిని కలుపుకొని పార్టీని గెలుపు తీరాలని చేర్చుతానని, పార్టీ లైన్ దాటే వారిపై చర్యలు తప్పవని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేడారం మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, రామగుండం నియోజవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, సీనియర్ నాయకులు మేరుగు హన్మంతుగౌడ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, కోమల్ల వాసు, అక్కెపల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగ చక్రధరరెడ్డి, ఆడెపు స్వతంత్రకుమార్, మంథని క్రిష్ణ, మౌటం నర్సింగం, శాతరాజు రమేష్, ఎండి ఫహీం, మొలుగూరి రాజవీరు, ముస్త్యాల సంతోష్, రెడపాక క్రిష్ణ, అమరగాని ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మాలల జనాభాను తక్కువగా చూపించిన సీఎం రేవంత్ రెడ్డి

- మాలల సత్తా అంటే ఏంటో సీఎంకు చూపిస్తాం
- పొనగంటి మధుకర్



**భూపాలపల్లి, ఫిబ్రవరి - 5:(ది క్రైమ్ న్యూస్):** మాలల సత్తా ఏంటో సీఎం రేవంత్ రెడ్డికి చూపిస్తామని మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పార్లమెంట్ లో వర్గీకరణ బిల్లు ఆమోదం అసాధ్యమని తెలిసి కూడా విభజించు పాలించు బ్రిటిష్ సంప్రదాయానికి కాంగ్రెస్ తీసుకొస్తూ ఏ రాష్ట్రం సైతం వర్గీకరణ బిల్లుపై సంప్రదించకుండా ఉంటే రేవంత్ రెడ్డి కి దేనికోసం అంత ఆత్రుత అని వారు ఎండగట్టారు. మొత్తం రెడ్లు తెలంగాణ రాష్ట్రాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని రాజకీయ చైతన్యం కలిగిన మాలల జనాభాను తక్కువగా చూపించి వర్గీకరణలో అత్యంత తక్కువ చేసి కేవలం ఐదు శాతానికి పరిమితం చేస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మాల మంత్రులు, ఎమ్మెల్యేలు, మండలి సభ్యులు ఎలా వర్గీకరణ తీర్మానం కోసం ఒప్పుకున్నారని,ఏ పదవుల కోసం జాతిని తాకట్టు పెట్టారు? మాల కుటుంబాలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ని డ్రామాలు చేసినా వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం అసాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు గూడెపు సదయ్య, కర్నే సుధాకర్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# "ఇఫ్టు" ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల నిరసన



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక, మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కు తీసుకోవాలి, ఐ ఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం కాలనిలో, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కే.ఎం) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కాలనిలో యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో కార్మిక, వ్యవసాయ రంగాలను పట్టించుకోక పోవడం లేదని ఆరోపించారు. అదేవిధంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికునికీ కనీస వేతనం 26,000 రూపాయలను నిర్ణయించి అమలు చేయాలని, 8 గంటల పని దినాన్ని పరిరక్షించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 పని దినాలు చేయాలని, అదేవిధంగా రోజు వారి కూలీ రూ.600 ఇప్పించాలని, దీన్ని బడ్జెట్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ "బడ్జెట్" స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని ఆయన దుయ్యబట్టారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు వి. రమేష్, డి. బాబు, సిహెచ్. దుర్గేష్, రాజబాబు, శంకరమ్మ, బి. లక్ష్మి, రాజమ్మ, కవిత, జలపతి నాయక్, కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై మృతి





**జగిత్యాల( ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం చిల్వకోడూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో, డీసీఆర్‌బీ ఎస్ఐ శ్వేత మరియు ద్విచక్రవాహనంపై ఉన్న వాహనదారుడు ప్రాణాలు కోల్పోయారు. హెచ్‌ఎఫ్ డీలక్స్ టీ ఏస్ 21 జి 41 72 నెంబర్ ప్లేట్‌తో ఉన్న ద్విచక్రవాహనంపై ఉన్న వాహనదారుడు కూడా మరణించారు. ధర్మారం మండలం అరుణకొండ నుండి జగిత్యాలకు వస్తున్న ఎస్ఐ శ్వేత, అతి వేగంతో ముందుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ మరణించారు. ప్రమాదం జరిగిన తర్వాత, కారు రోడ్డుకు కిందికి దూసుకెళ్లింది.తన విధులకు అత్యంత నిబద్ధతతో పనిచేసిన ఎస్ఐ శ్వేత, గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ప్రాంతాలలో ఎస్ఐగా పనిచేశారు.ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు డిఎస్పీ రఘు చందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టి, మృతదేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## కంప్యూటర్ ఆటోమేషన్ కోర్సుల్లో అడ్మిషన్లకు ధరఖాస్తులు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆరునెలల వ్యవధి గల ఆఫీస్ ఆటోమేషన్ కంప్యూటర్ కోర్సుల్లో ధరఖాస్తులు చేసుకోవాలని శ్రీ చైతన్య పారామెడికల్ సైన్సెస్ వొకేషనల్ జూనియర్ కలాశాల ప్రిన్సిపల్ సొల్లూరి మల్లేషం తెలిపారు. ఫిబ్రవరి 7న ధరఖాస్తులకు ఆఖరు గడువన్నారు. పదవతరగతి పూర్తి చేసి చేసిన అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు. పోస్టల్, సింగరేణీ, టిఎస్పిఎస్సి, విద్యుత్ తదితర ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో జూనియర్ అసిస్టెంటు, గ్రూప్ 3,4 ఉద్యోగాల భర్తీకి ఈ కోర్సు ఉపయోగపడుతుందని వివరించారు. పూర్తి వివరాలకు కాలేజీలో గానీ, 9440642832 నంబరులో గానీ సంప్రదించాలని కరెస్పాండెంట్ తెలిపారు.

# సంపాదకీయం

## సుప్రీం తీర్పు పైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ది ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటీఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

# దేశరాజధాని ఢిల్లీలో ఓట్ల పండుగ

### అందరూ ఓటేయాలని ప్రధాని మోడీ పిలుపు

### ఆప్ అవినీతిని గుర్తుకు తెచ్చుకోవాలన్న రాహుల్



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంభోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుంది. రాజ్యాంగాన్ని బలోపేతం చేసి ఢిల్లీని తిరిగి పురోగతి మార్గంలో నడిపిస్తుంది. ఓటు వేసేటప్పుడు, కలుషితమైన గాలి, మురికి నీరు, చెడిపోయిన రోడ్లకు ఎవరు బాధ్యులో గుర్తుంచుకోండి. స్వచ్ఛమైన రాజకీయాలు చేయడం గురించి మాట్లాడుకుంటూ ఢిల్లీలో అతిపెద్ద కుంభకోణానికి పాల్పడింది ఎవరు? అనేది గుర్తుంచుకోండి' అని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు 13,766 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. 70 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల 699 మంది అభ్యర్థుల పోటీపడుతున్నారు. ఈ నేతల భవితవ్యాన్ని ఢిల్లీ ఓటర్లు తేల్చనున్నారు. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. పాలనా రికార్డు, సంక్షేమ పథకాలే ఆధారంగా వరుసగా మూడవసారి అధికారంలోకి రావాలని ఆశిస్తోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఈ ఎన్నికల్లో గెలిచి మళ్లీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు దేశ రాజధానిలో రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపురేఖలు ఇవ్వగలదని అంతా భావిస్తున్నారు.

# అక్రమిత కాశ్మీర్‌కు హమాస్

### అప్రమత్తం అయిన భారత్ నిఘా

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అడుగుపెట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో భారత నిఘా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేశారు. దీనిలో ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, సీనియర్ నాయకులు కూడా పాల్గోనున్నారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి ప్రసంగించనున్నట్లు కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. అతడు కశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలు తమ వాదనలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు దీనిని వాడుకోవచ్చు. మసూద్ అజర్ సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు సభకు హాజరుకావచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో భారత హోం మంత్రి అమిత్ షా మంగళవారం జమ్మూకశ్మీర్‌పై హైలెవల్ మీటింగ్‌ను నిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులను, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటి అంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కశ్మీర్‌లో వాహన తనిఖీలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గతేడాది ఆగస్టులో హమాస్ నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా దీనికి వేదికైంది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అతడు సన్నిహితుడు.

# భక్తుల టూరిజం కార్పొరేషన్ ప్రత్యేక ప్యాకేజీ

హైదరాబాద్ : ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటించింది. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52 సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు. ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యను పెంచుతోంది.

# వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం


### ఈ కేసులో నిందితుడి కుమారుడిపై కేసు

### పోలీసు అధికారులపైన కేసు ఫైల్

హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. అలాగే పలువురు పోలీసు అధికారులపైనా కేసు ఫైల్ అయ్యింది. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు జైల్లో చైతన్య తమను కలిసి మభ్యపెట్టినట్లు గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు దస్తగిరి. వివేకా కేసులో కేవలం బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అపద్దాలు చెప్పాల్సి వచ్చిందని.. చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేస్తే రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య మభ్యపెట్టినట్లు అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా చైతన్య రెడ్డితో పాటు అప్పట్లో కేసు నమోదు చేయకుండా నిందితులకు సపోర్టు చేయమని తనపై ఒత్తిడి తెచ్చిన పోలీసు అధికారులపైనా దస్తగిరి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై పులివెందుల పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారు. కాగా.. 2023 నవంబర్‌లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న సమయంలో చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి తనను బెదిరించాడంటూ పలు మార్లు మీడియా కు తెలిపారు దస్తగిరి. అంతే కాకుండా సీబీఐ, జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశారు. మొత్తానికి దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదుపై ఎట్టకేలకు చైతన్య రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చైతన్య రెడ్డితో పలువురు పోలీసులు అధికారులపై కూడా కేసులు నమోదు అయ్యాయి.అయితే గతంలో దస్తగిరి ఫిర్యాదును తప్పుబట్టారు చైతన్య. కేవలం మెడికల్ క్యాంపు కోసమే జైలు వెళ్లినట్లు చెప్పు కొచ్చారు. తనతో పాటు జైలు అధికారులు, వైద్యాధి కారులు ఉన్నట్లు తెలిపారు. తాను నిజంగా జైలుకు బెదిరించడానికే వెళ్లి ఉంటే అప్పుడే ఎందుకు ఫిర్యాదు చేయాలేదని అప్పట్లోనే చైతన్య రెడ్డి ప్రశ్నించారు. దస్తగిరిది అంతా క్రిమినల్ మైండ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. మరి ఇప్పుడు తాజాగా పోలీసులు కేసు నమోదు చేయడం పట్ల చైతన్య రెడ్డి ఏ మేరకు స్పందిస్తారో చూడాలి. మరోవైపు దస్తగిరిని బెదిరించా రంటూ ఆరోపణలు ఎదుర్కుంటున్న చైతన్య రెడ్డికి గతంలో సుప్రీం కోర్టు నోటీసులు కూడా జారీ చేసింది.

# అసుర భంజనం అమర రంజనం

శుక ఉవాచ- పరీక్షిన్మహారాజా! ఒకనాడు అరిష్టుడు (మూర్తీభవించిన అశుభం, ఉపద్రవం) అనే అసురుడు అచ్యుతు-కృష్ణునికి అరిష్టం కలిగించాలని వృషభ రూపం ధరించి, అహంకారంతో మహావేగంగా నందవ్రజం- మందపై అమాంతంగా విరుచుకుపడ్డాడు. గొల్లలూ, ఎద్దులూ, ఆవులూ, దూడలూ సర్వం చెల్లాచెదరు కావడం వల్లవ వీరుడు హరి పరికించాడు. తల్లడ పడి గొల్లలందరూ శౌరిని శరణు వేడారు. నందుపట్టి దానవుని కొమ్ములు పట్టి వానిని మట్టి కరిపించి, వాని కొమ్ము పీకి దానితోనే వాణ్ని చితకకొట్టాడు. అసురుడు పస చెడి ఉసురులు- ప్రాణాలు విడిచాడు. విబుధులు- వేల్పులు హరిపైవిరివిగా విరుల వానలు కురిపించారు. 'వృషః, వృషభః' అనగా ఇహ- పర సర్వసుఖ ఫలాలను వర్షించే 'ధర్మం'. ఇక్కడ ధర్మంగా చలామణి అయ్యే అధర్మమే వృషభాసురుడు. ధర్మ ఆభాస, ధర్మంగా తోచే అధర్మం- మేక వన్నె పులి, పయోముఖ విషకుంభం! భగవద్, భక్తి విరుద్ధ ధర్మంలో అసురత్వం నివాసముంటుంది. బలరామకృష్ణులు నందగోకులం- బృందావనంలో భద్రంగా ఉన్నారని నారద మునీంద్రుని వలన విన్న, హింసకు మారుపేరైన కంసుడు దేవకీ వసుదేవులను ఇనుప సంకెళ్లతో బంధించాడు. రామకేశవులను హత మార్చడానికి కేశి అనే రేగాము- రాక్షసుని గోకులానికి పంపాడు. అనంతరం మంత్రులను, మావటివాండ్రను, చాణూర ముష్టికులనే దుష్టులైన మల్లయోధులను పిలిపించి వారితో ఇలా పలికాడు%



ఆధ్యాత్మికం

## జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహిక కమిటీలో

# ఎస్సీ ,ఎస్టీ సబ్సిడీలు ఆమోదించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ లో ఎస్సీ ఎస్టీ సబ్సిడీలను త్వరితగతిన ఆమోదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున ఇండస్ట్రియల్ అధికారులు, బ్యాంక్ అధికారులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహిక కమిటీలోని ఎస్సీ ఎస్టీ సబ్సిడీలను త్వరితగతిన ఆమోదించాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ లో జిల్లాలోని పదివేల మంది నిరుద్యోగ యువతలను గుర్తించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోర్టల్ లో వారి వివరాలను ఏప్రిల్ మాసం లోపు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద పెండింగ్లో ఉన్న అప్లికేషన్లను వెంటనే ఆమోదం తెలపాలని అన్నారు.అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో మరియు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి (కెసిసి) కిసాన్ క్రెడిట్ కార్డు లో పాలిచ్చే గేదలు కలిగి ఉన్న రైతులకు ప్రతి వెటర్నరి డాక్టర్ 250 మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎంఈజీపి లో ఒక్కొక్క వెటర్నరి డాక్టర్ ఒక డైరీ యూనిట్ ప్రపోజల్ పంపించాలని, పశువుల పాకల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శ్రీనిధి పథకం కింద పాడి గేదెలు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపాలని, రైతులకు వీటిపై అవగాహన కల్పించి ప్రతిపాదనలు వేటర్నరీ డాక్టర్ వద్దకు పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇన్చార్జి ఏడి ఇండస్ట్రీస్ కీర్తి కాంత్, ఎల్ డి ఎం వెంకటేష్, జోనల్ మేనేజర్ టీజీ ఐఐ సి పద్మజ, సంబంధిత శాఖల అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వారసుల సమస్య పరిష్కారించాలి

- **బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్**
- **మారుపేర్ల బాధితులకు న్యాయం చేస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 04:-** సింగరేణి కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ ఉద్యోగ బాధితుల మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గోలేటి టౌన్ నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు చేస్తున్న పాదయాత్ర బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం వరకు చేరుకుంది. ఈ క్రమంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బాధితులు చేస్తున్న పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుపేర్లు, విజిలేన్స్ ఎంక్వైరీ పేర సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించకుండా రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వారసులకు మారుపేర్లు విజిలెన్స్ ఎంక్వేరీలు లేకుండా 10 రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. సమస్య పరిష్కారం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చినా కార్మికుల వారసులను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వెంటనే మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని, సింగరేణి అధికారులను పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు.

# అన్ని వర్గాల ప్రజలు సంతోషించే విధంగా కేంద్ర బడ్జెట్

**- ప్రధానమంత్రి మోడీ, నిర్మల సీతారామన్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో 2025- 26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ను స్వాగతిస్తూ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి పట్టణంలోని జెండా కూడలిలో ప్రధానమంత్రి మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్యతరగతి వారికి ఉపయోగంగా ఉంది. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఉపయోగకరం ,ఈసారి కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పైన అన్ని వర్గాలలో కూడా మంచి అభిప్రాయం ఉంది . జిల్లాకో క్యాన్సర్ యూనిట్ ఇవ్వడం అంటే మధ్యతరగతి కుటుంబాలలో వెలుగులు నింపడమే , అన్ని వర్గాలకు లాభదాయకంగా ఉన్నటువంటి బడ్జెట్పై కావాలనే ప్రతి పక్షాలు ప్రజలని తప్పు దొవా పట్టిస్తున్నారని, కానీ ప్రజలు తెలుసుకొని బిజెపి కి అనుకూలంగా ఉన్నారని తెలియచేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , పోసాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్.ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, కుక్క వంశీ శ్రీధర్ పిట్టల వినయ్ సోడా బాబు ఉమేష్ వేణు, గాధాసి సతీష్, పూదరి హరీష్, వీరేష్ గౌడ్, పోగుల రాజు, సత్యం గౌడ్, జాపతి శ్రీనివాస్, బోలవేనా సురేందర్, అన్నాసి వంశీ, కుక్క ఆంజనేయులు, తోట ప్రశాంత్, రాజా, ఉదయ్, కిరణ్, సబ్బు మల్లయ్య, శివయ్య, చిందే శివసాయి, తోగారి రాకేష్.వంశీ.కుమార్. వినయ్ అజయ్.సదయ్య శ్రీనివాస్ మల్లేష్. సాయి కృష్ణ సొల్లూరి మణికంఠ శివ సంజయ్ రాజ్ కుమార్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడినీ సన్మానించిన రామగిరి మండల బిజెపి నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 05:** పెద్దపెల్లి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కర్రు సంజీవరెడ్డి ని రామగిరి మండల బిజెపి పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం పెద్దపల్లి నందన గార్డెన్లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయనతో పాటు పాల్గొన్నారు. తర్వాత పార్టీ కార్యకర్తలతో నూతన అధ్యక్షుడు అనేక విషయాలపై చర్చించి రానున్న రోజులన్నీ బిజెపివేనని అన్ని మండలాల్లో, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, పెద్దపెల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, నాయకులు కందుల రమేష్, నాంసాని మహేష్, రాసూరి అరుణ్ మైదం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో కాంగ్రెస్ వాదుల సంబరాలు

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** బీసి, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ బిల్లుల ఆమోదంపై హర్షిస్తూ, బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ వాదులు కాలనిలో స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక వాటర్ టాంక్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ వాదులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి, బాణసంచ కాల్చారు. అనంతరం పట్టణ అధ్యక్షులు జి. రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదించడం జరిగిందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులు డి. శ్రీధర్ బాబు, బట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాగంటి శంకర్, మాజీ సర్పంచ్ సిహెచ్. సదానందం, దేవనపల్లి చక్రపాణి, రాములు, తిరుపతి రెడ్డి, కేశవులు, సారయ్య, కిషన్ నాయక్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 04:** మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు అందుకొని ఆర్థికంగా ఎదగాలని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగాలని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే ఆర్థిక పరిపుష్టి సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం. ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆయన కోరారు. తొమ్మిది రోజులపాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్ చాపర్తి రవీందర్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు కవిత తో పాటు అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిడమర్తి రవి ఉద్యమమే 9% రిజర్వేషన్ ఆమోదించడానికి కారణం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 05:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీ లో మాదిగలకు 9% రిజర్వేషన్ కలిపిస్తూ వర్గీకరణ తీర్మానం చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐ టి శాఖ,శాసన సభా వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ 2014 లో డా. పిడమర్తి రవి నాయకత్వం లో ఉపకులాల సంఘాలను కలుపుకొని మాదిగ జే ఏ సీ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్ కలిపిస్తూ వర్గీకరణ చేయాలనే డిమాండ్ తో అనేక ఉద్యమాలు చేసి రాష్ట్రమంతా తిరుగుతూ మాదిగలను చైతన్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తన డిమాండ్ తెలిసేలాగా చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 9% రిజర్వేషన్ ఆమోదించడానికి పిడమర్తి రవి ఉద్యమమే కారణం అని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ జే ఏ సీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్, మాదిగ జే ఏ సీ డివిజన్ అధ్యక్షులు బూడిద శంకర్ తదితరులు పాలుగోన్నారు.

## జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు గజమాలతో ఘన సన్మానం



**జమ్మికుంట ఫిబ్రవరి 5 (ది క్రైమ్ న్యూస్):** జిల్లా మంత్రి పొన్నంకు, ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు గజమాలతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కులగణన చేపట్టి విజయవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేసి నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి బీసీల జనాభా ప్రకారం వారికి రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సందర్భంగా కుల గణన కోసం ఎంతగానో కృషి చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు చేస్తూ ఘన సన్మానం చేశారు. జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, దొంత రమేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, తడక శ్రీకాంత్, బొంగోని వీరన్న, పంజాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి తహసీల్దార్ గా డి.రాజయ్య



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండల తహసీల్దార్ గా డి రాజయ్య బుధవారం విధుల్లో చేరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన బదిలీ ల్లో భాగంగా పెద్దపల్లి లో తహసీల్దార్ గా విధులు నిర్వహించిన రాజ్ కుమార్ ను మంథని కి బదిలీ చేయగా అక్కడ విధులు నిర్వహిస్తున్న రాజయ్య ను పెద్దపల్లి కి బదిలీ చేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజయ్య బుధవారం విధుల్లో చేరారు. డిప్యూటీ తహసీల్దార్ లు విజేందర్, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ రాజి రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాకేత్, అర్ ఐ లు రాజిరెడ్డి, భాను తో పాటు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలకు కట్టడి

## - పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసిపి గజ్జి కృష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి, జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత పెద్దపల్లి పట్టణంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయని, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు తగ్గే అవకాశం ఉందని ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన కాలనీ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో డివిజన్లోని పట్టణాలు, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, దొంగతనాల నివారణకు కృషి చేస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్దగల జిల్లా కోర్టు పక్క గల్లీలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరాలను బుధవారం పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, పెద్ద పట్టణంలోని రంగంపల్లి వద్ద 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన కాలనీ ప్రజలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు అవగాహన కల్పించి, ఇతర ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలను, పనిచేసే విధంగా మెయింటెనెన్స్ చేయాలని, సీసీ కెమెరాలను మొబైల్ కు కనెక్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కార్మిక, రైతు ప్రజా, వ్యతిరేక బడ్జెట్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకిస్తూ, రైతు, వ్యవసాయ కార్మిక సిఐటియు కార్మిక సంఘాల ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక బడ్జెట్ నిరసిస్తూ సి ఐ టి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు జి జ్యోతి, సీపెల్లి రవిందర్ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 01 న పార్లమెంట్లో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 2025 ౨26 బడ్జెట్ కార్మిక, రైతు ప్రజా, వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. కార్పోరేట్లకు అనుకూలంగా బడ్జెట్ ఉందని అన్నారు. పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించలేదని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేస్తూ ప్రకటన చేయలేదని అన్నారు ఉపాధి,నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి బిజెపి ప్రభుత్వం వంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అంగన్వాడి ఆశా తదితర స్కీం వర్కర్లకు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయకుండా ఈ బడ్జెట్లో మోసం చేసిందని అన్నారు.. ఈ బడ్జెట్ను తక్షణం సవరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి సాగర్, చింతల కొండయ్య, కొమురయ్య, చింతలరాజేశం, రాజేశ్వరి, సుద్దాల సతీష్, శంకరయ్య, అన్వేష్, లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలిచిన రెండు నెలల్లోనే అక్రమ వాటర్ ప్లాంట్‌లను తొలగింపజేస్తా: ఊట్ల చంద్ర రెడ్డి





**కూకట్ పల్లి ఫిబ్రవరి 05 (ది క్రైమ్ న్యూస్):** బస్తి అధ్యక్షుడిగా గెలిచిన రెండు నెలల లోనే పాపిరెడ్డి నగర్ బస్తీలో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ లను తొలగింపజేస్తానని ఆవు దూడ గుర్తుతో బస్తి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పాపిరెడ్డినగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 12 మధ్యలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం (ఎన్నికల బహిరంగ సభ) కు బస్తి ఇంటి యజమానులు పెద్ద ఎత్తున హాజరై ముక్త కంఠంతో చంద్రారెడ్డి కి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తున్న విషయం ఇంటి యజమానులందరికీ తెలిసిన విషయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందిస్తున్న సహకారానికి బస్తి వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే తన పై అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రత్యర్థి విశ్వప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఇంటి యజమానులను తప్పుదోవ పట్టిస్తూ ఓట్లు దండుకొని అందలమెక్కాలని ప్రయత్నిస్తున్న ప్రత్యర్థిని ఓడగొట్టి బస్తి నుంచి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. దేవదేవుళ్లకు ప్రతిరూపం ప్రజల ఆరాధ్యమైన అవుదూడ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మరోసారి తనను అధ్యక్షుడిగా గెలిపించాలని చంద్రారెడ్డి ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7న శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 9 పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఇంటి యజమానులు అందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, ఓటు వేసేందుకు వచ్చే ఇంటి యజమానులు స్టీరింగ్ కమిటీ



ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తప్పక తమ వెంట తీసుకుని వచ్చి ఓటు వేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వెబ్ సైట్ నందు పూర్తి వివరాలు పొందుపరచాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 05( ది క్రైమ్ న్యూస్ ):** జిల్లాకు సంబంధించిన స్కీమ్స్, ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎన్ఐసి వారికి జిల్లా అధికారులు అందజేసినచో జిల్లా వెబ్సైట్ నందు పొందుపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, డి. వేణు తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందించే సమాచారాన్ని ప్రతి సోమవారం వెబ్సైట్ నందు అప్డేట్ చేయడం జరుగుతుందని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే హెల్ప్ డెస్క్ కు జిల్లా అధికారులు తమ యొక్క కార్యాలయం ద్వారా నిర్వహించే స్కీమ్స్, ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన బ్రోచర్లను, సమాచారాన్ని అందించిన చో హెల్ప్ డెస్క్ నందు డిస్ప్లే చేయడం జరుగుతుంది. అదేవిధంగా తమ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి యొక్క ఫోన్ నెంబర్ ను హెల్ప్ డెస్క్ కు అందించాలని,పాత పెండింగ్ ఫైల్స్ మరియు పనిచేయని ఎలక్ట్రానిక్ వస్తువులను డిస్పోజ్ చేయాలని, ప్రతి కార్యాలయంలో అధికారి మరియు సిబ్బందికి సంబంధించి వారి యొక్క పేరు హెూదాతో కూడిన నేమ్ ప్లేట్లను తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎం.ఎల్.సి ఎలక్షన్ కు సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ట్రాన్స్పోర్ట్ బ్యాలెట్ పేపర్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ లకు సంబంధించిన ప్రణాళికను ఇప్పటినుండే రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ. గంగయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు దళిత నాయకుల సంబరాలు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి5(ది క్రైమ్ న్యూస్):** అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సంబర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి ధన్యవాదాలు తెలిపారు. మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలో దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి ఘనంగా నివాళు లర్పించి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో కనకం రాకేష్ , ఎల్కాపెల్లి వెంకటేష్ , నేలవేణి కుమార్ , మరుపాక దేవేందర్ , నేలవేణి లౌకిక్ , గోపి ,సాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బాలల హక్కులను పరిరక్షించాలి

## - డి.సి.పి.యు ఐ. నిర్మల



**ధర్మారం, ఫిబ్రవరి, 5 (ది క్రైమ్ న్యూస్):** బాలల హక్కులను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ ఐ.నిర్మల అన్నారు. ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన బాలల హక్కుల అవగాహన సదస్సులో పాల్గొన్న నిర్మల మాట్లాడుతూ పిల్లలను పనులకు పంపించకూడదని, బాల కార్మిక వ్యవస్థని ఎవరుకూడా ప్రోత్సాహించకూడదని నేటి పిల్లలే రేపటి పౌరులు కాబట్టి బడి వయసు ఉన్న ప్రతి ఒక్కరిని విధిగా పాఠశాలల్లో చేర్పించి దేశ భవిష్యత్తుకై పాటు పడాలని కోరారు. ఈ సందర్బంగా బాలల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు ప్రోత్సాహించవద్దని, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి సమస్యలు ఎదురైనా 1098 నంబర్ కు ఫోన్ చేసి తమ సహకారాన్ని పొందవచ్చునని సూచించారు. ఫోక్సో చట్టం గురించి ఈ సందర్బంగా తెలియజేసారు. తల్లిదండ్రులు లేని పిల్లలు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందిస్తే వారికి రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కే.పి.నరేందర్ రావు, ఉపాధ్యాయులు నూతి మల్లయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన బూటకపు సర్వే... కుల గణన సర్వే శాస్త్రీయంగా లేదు

- ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు చేసే పొంతన లేదు
- గుంజపడుగు హరిప్రసాద్, బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి5(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కరీంనగర్ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిసిలకు న్యాయంగా రావాల్సిన వాటకోసం మా ప్రభుత్వం సమగ్ర కులగణన చేసి బిసిలకు నలబై రెండు శాతం రిజర్వేషన్ కల్పిస్తాని నమ్మపలికి అధికారం లోకి వచ్చిన సంవత్సరం తరువాత ఒక బూటకపు సర్వే చేయించి బిసి జనాభా లెక్కలను తక్కువగా చూపించి అగ్రవర్ణాల పది శాతం రిజర్వేషన్ కాపాడటానికి ఓసి జనాభా లెక్కలను పెంచి బిసిల సంఖ్యను తక్కువగా చూపించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం,గత ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వే ప్రకారం 46 శాతానికి బిసి కుదించి లెక్కల చూపడం పూర్తిగా దుర్మార్గమైన చర్యగా యావత్ బిసి సమాజం దీన్ని తీవ్రంగా ఖండిస్తుందని,అగ్రకులాల జనాభా సంఖ్యను రెట్టింపు చేసి చూపించి అదే బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఖ్యను పూర్తిగా తగ్గించి చూపడం బిసిలు తట్టుకోలేక పోతున్నారు. తెలంగాణలో ఈ కుల గణన సమగ్రంగా చేయని రేపు వారు అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా సర్వే చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెబితే నమ్మేది ఎలా అని ప్రశ్నిస్తున్నాం. గతంతో పోల్చితే తెలంగాణలో బీసీల సంఖ్య పెరిగింది కాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మాత్రం బిసిలు ఈరాష్ట్రంలో తగ్గిపోయారు అని లెక్కల చూయించి రేపు జరగబోయే ఎన్నికలలో బిసి రిజర్వేషన్ ను కుదించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అతిపెద్ద కుట్ర,ఎనమిది శాతం ఉన్న అగ్రకులాల సంఖ్యను డబుల్ చేసి చూయించి బిసిలకు అవకాశాలు రాకుండ అణచివేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిన్న అసెంబ్లీ ప్రవేశ పెట్టిన మోసకారి నివేదిక అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# పెద్దపల్లిలో పరువు దక్కేనా?

## • విజయ రమణారావుకు సవాల్‌గా మారనున్న స్థానిక ఎన్నికలు
## • పథకాలే ప్రతిబంధకాలు • క్లీన్ స్వీప్ నల్లేరు మీద నడకేమీకాదు

**స్టేట్ బ్యూరో ( ది క్రైమ్ న్యూస్) పెద్దపల్లి, ఫిబ్రవరి 5:** మొన్న పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బి.ఆర్.ఎస్ శిబిరంలో నూతనోత్సాహాన్ని నింపితే.... కాంగ్రెస్ గూటిలో మాత్రం కలవరాన్ని రేపింది. లైట్ గా తీసుకుంటున్నాం అని పైకి చెప్పినా కూడా కాంగ్రెస్ నాయకుల్లో కంగారు మొదలైంది అని చెప్పవచ్చు. నిశ్శబ్దంగా ఉన్న బిఆర్ఎస్ శ్రేణులకు కవిత బూస్టింగ్ ఇచ్చింది అనడంలో సందేహం లేదు. స్థానిక సమరానికి గులాబీ దండు సై అంటే సై అంటున్నది. ఇప్పుడు వచ్చిన సమస్య అంతా అధికార కాంగ్రెస్ పార్టీకి మాత్రమే. గత ప్రభుత్వం పై వ్యతిరేకత, తన వ్యక్తిగత అభిమానం, చరిష్మా అన్ని కలిపి విజయ రమణారావు పెద్దపల్లి గడ్డపై 50 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయ ధ%శీ%కా మోగించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొద్ది రోజులకే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి సీటును కాంగ్రెస్ గెలుచుకున్నా కూడా ఓట్ల శాతం మాత్రం గణనీయంగా పడిపోవడం గమనార్హం. ఈ లెక్కన రాబోయే స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గం మీద పట్టు సాధించడం సులభం కానే కాదు.

### - పథకాలే ప్రతిబంధకాలు





కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చెప్పిన ఆరు గ్యారెంటీలు 420 హామీలే ఇప్పుడు అసలైన అవరోధాలు. ప్రతిపక్ష హెూదాలో రైతుల పక్షాన నిలబడి కొట్లాడి ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను పెంచడంలో బి ఆర్ ఎస్ పార్టీ వంద శాతం సక్సెస్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీపై విపరీతమైన ఆశలు పెట్టుకున్న జనాలకు సంక్షేమ పథకాలు అందకపోవడంతో నిరాశకు గురై... ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు. రానున్న స్థానిక ఎన్నికలపై ఈ ప్రభావం కచ్చితంగా పడనున్నది.

### - మండలంలో ఒక్క గ్రామానికే

నియోజకవర్గ అంతట ప్రతి గ్రామానికి గ్రామ సభలు నిర్వహించి నాలుగు పథకాలు( ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా)లకు సంబంధించి లబ్ధిదారుల పేర్లను ప్రకటించి ఆ తర్వాత ఈ పథకాలన్నింటినీ కేవలం మండలంలో ఒక్క గ్రామానికి మాత్రమే అమలు చేయడంతో మిగిలిన గ్రామాల ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. అన్నం అందక కొందరు ఏడిస్తే... అందింది చాలక ఇంకొందరు ఏడ్చారన్నట్టు మండలంలో ఒక గ్రామానికే ఇవ్వడం... ఇచ్చిన గ్రామంలో కూడా రైతులు సంతృప్తిగా లేకపోవడం గమనార్హం. రెండుసార్లు ఇస్తా అని ఎగ్గొట్టి, మూడోసారి కి ఇచ్చారు, మళ్లీ ఇస్తారో లేదో కూడా తెలియదు ఇందులో కొత్తదనం ఏమున్నది అంటూ మొహం మీదనే కుండ బద్దలు కొట్టినట్లు కొందరు చెప్తున్నారు

### - క్లీన్ స్వీప్ సాధ్యమేనా?

నియోజకవర్గంలోని ఆరు మండలాల జడ్పీటీసీలు, మండల అధ్యక్ష పీఠాలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లను గెలిపించుకొని క్లీన్స్వీప్ చేయడం అంత సులభమేమీ కాదు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్కు స్థానం ఇవ్వకుండా దాదాపుగా అన్ని పదవుల్లోనూ తనవారిని గెలిపించుకోగలిగింది. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ఏడాది కాలంలోనే జరగనున్న ఈ ఎన్నికల్లో పట్టు నిలుపుకోవడం నల్లేరు మీద నడకేమి కాదన్నది రాజకీయ విశ్లేషకుల భావన. ఇది విజయ రమణారావు రాజకీయ భవిష్యత్తుకు పెను సవాలుగా మారనున్నది.

• పథకాల పైలెట్ గ్రామాల్లోనూ వ్యతిరేకత
• ప్రజాదరణ లేని క్రింది స్థాయి నాయకులు
• పెద్దపల్లి రాజకీయ రణరంగం పై స్పెషల్ ఫోకస్

### - ప్రజాదరణ లేని క్రింది స్థాయి నాయకులు

ఒకటి రెండు మినహా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బలమైన కిందిస్థాయి నాయకులు లేరు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించినా కూడా అది కేవలం విజయ రమణారావు వ్యక్తిగత చరిష్మాతోనే సాధ్యమైందన్నది అక్షర సత్యం. కిందిస్థాయి నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదు అన్నది జగమెరిగిన సత్యం. ఇదే ఇప్పుడు విజయ రమణారావుకు అసలు తలనొప్పిగా మారిన అంశం. తానే ఈ ఎన్నికల్లో పోటీ చేసినట్టుగా గ్రామ గ్రామాన ప్రచారం చేస్తే తప్ప బయటపడే పరిస్థితి కనబడటం లేదు. విజ్ఞన్నను చూసి ఓట్లు వేసినం కానీ... వీళ్ళ ముఖాలు చూసి కాదు అంటూ కుండబద్దలు కొట్టినట్టు చెప్తున్న జనాల అభిప్రాయాల్ని ఎమ్మెల్యే గారు ఎలా తనకు అనుకూలంగా మార్చుకోగలడో నియోజకవర్గం మీద చేజారి పోతున్న పట్టును ఎలా సాధించగలడో వేచి చూడవలసిందే .....

# మహా కుంభాభిషేకం మహెూత్సవాన్ని
## అత్యంత వైభవంగా నిర్వహించాలి

### • అధికారులు టీం వర్కుగా పనిచేసి విజయవంతం చేయాలి • జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**కాళేశ్వరం ఫిబ్రవరి 5 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం దేవస్థానంలో మహాకుంభాభి షేకం ఏర్పాట్లను ముఖ్యంగా గోపురాల పరంజా పనులను మెట్ల మార్గం ద్వారా పైకి ఎక్కి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. ఆలయ పరిసరాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ కు ఆలయ ఈవో ఎస్ మహేష్ వివరించారు. కుంభాభిషేకానికి మూడు రోజుల్లో దేవాలయంలో జరిగే పూజాల వివరాలను ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మహా కుంభాభిషేకం గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం దేవస్థానంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దాదాపు 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న కార్యక్రమమని చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కార్యక్రమం అని, భవిష్యత్తులో ఇతర దేవాలయాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి అవకాశం ఉందని విజయవంతం చేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. భక్తులు, యంత్రాంగం పరస్పర సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రధాన గోపురం ముందు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులు కార్యక్రమం వీక్షించేందుకు వీలుగా ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు రద్దీ నియంత్రణ, క్యూ పాటించడానికి వీలుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాలయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ సుమలత, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్వో శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.





### ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై మానకొండూరులో
# నాయకుల సంబరాలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు కనకం అశోక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యేకవ్వంపల్లిసత్యనారాయణ చిత్రపటానికినాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కనకం అశోక్ మాట్లాడుతూ.. గత 30సంవత్సరాల పోరాటం తరువాత నేడు తెలంగాణ అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి తీర్మానానికి ఆమోదం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకుల పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం టపాసులు పేల్చి, సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోండ్ర సురేష్, నాయకులు చలిగంటి ఓదెలు, జీడి శ్యామ్, కనకం కుమార్, రాపాక సుభాష్, కోండ్ర రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి బి ఫాం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి5(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి బీఫామ్‌ను హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల్ మండలం చేయాలని గ్రామస్తులు ధర్నా



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉప్పల్‌లో హుజురాబాద్ టి పరకాల ప్రధాన రహదారి పై వద్ద జరిగిన ధర్నాలో ఉప్పల్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది..అక్కడికి (పోలీసు) వాళ్ళు వచ్చిన ఆగకుండా నినాదాలు వెల్లువెత్తాయి ధర్నాలో మహిళా సోదరీమణులు పాల్గొనడం జరిగింది..ఇంకా ఇలానే జరగబోయే.. మున్ముందు కార్యక్రమాలలో. ( ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టకుండా) మన నినాదాలు ప్రభుత్వానికి తెలిసేలా.. ప్రయత్నం చేద్దాం. అందరూ కలసి పోరాడుదాం. ఇది ఎవరి కోసమో ఎవరి స్వార్థం కోసమో కాదు. మన లక్ష్యం ఒక్కటే మనం మండలం సాధించుకోవడం..ఊరిలో ఉన్న వాళ్ళు బయటికి వచ్చి పిడికిలి బిగించి నినాదాలు చేస్తేనే తప్ప మనకు మండలం రాదు...

## జర్నలిస్ట్‌ల వృత్తి కత్తి మీద సాము లాంటిది





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 05:** మంథని జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము లాంటిదని మంథని సింగిల్ విండో డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ ను ఆయన సందర్శించారు. ఇటీవలే నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, కంది కృష్ణా రెడ్డి లను ఆయన ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ వినో డైరెక్టర్ ఆకుల రాజబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గట్టుదుద్దెనపల్లి బాధితురాలికి ఎల్వోసీని అందించిన ఎమ్మెల్యే

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టు దుద్దెనపల్లికి చెందిన వి.శంకరవ్వ అనే మహిళ వెన్నెముక సమస్యతో బాధపడుతూ నిమ్స్ లో ట్రాన్స్‌ఫోమినల్ లంబార్ ఇంటర్‌బాడీ ఫ్యూజన్ శస్త్రచికిత్స చేయించుకోడానికై ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండున్నర లక్షల రూపాయల ఎల్వోసీని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శంకరవ్వ బంధువుకు బుధవారం హైదరాబాద్ లో అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ....మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 114మందికి అధునాతన వైద్యం, శస్త్రచికిత్సలు తప్పనిసరి కాగా భాదితుల తరపున ముఖ్యమంత్రికి సిఫారసు చేయగా సహాయ నిధి నుండి 3,53,83,000 రూపాయల ఎల్వోసీలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. సిఫారసు చేసిన వారందరికీ సత్వరమే ఎల్వోసీలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎల్వోసీ లు అందుకున్న వారు సదరు లేఖను నిమ్స్ డైరెక్టర్ కు అందించి వెంటనే చికిత్సలు పొందడమే కాకుండా అవసరమైన శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చని దీనికి రోగులు నయాపైసా చెల్లించకుండా బిల్లలను ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆపదలో ప్రభుత్వం అందించే ఎల్వోసీలు భాదితులకు వరం లాంటిదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి దళిత నాయకుల పాలాభిషేకం



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్సి సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి బుధవారం నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం బొజ్జ చంద్రమౌళి మాట్లాడుతూ....30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటానికి అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన సందర్భంగా శంకరపట్నం మండల అంబేద్కర్ సంఘం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎమ్మెల్యే కవ్వంపల్లి కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితుల పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం ఎంఆర్పిఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, గొడిశాల రాజ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరెపల్లి తిరుపతి, నాయకులు కీసర సంపత్, కనుకుంట్ల శంకర్, కనుకుట్ల సాగర్, శనిగరపు అంజి, మేకల సుభాష్, దుర్గం సంపత్, దేవునూర్ కిష్టయ్య, మోరే పోచయ్య, ఆరెపల్లి ఓదెలు, మోరే సుదర్శన్, సురేష్, కనకం హరీష్,బొజ్జ కొమురయ్య, మహమ్మద్ ఇసముద్దీన్ గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూర్ సదానందం, పురేల ప్రశాంత్, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, సముద్రాల లక్ష్మయ్య వీరయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాన్ని ధిక్కరిస్తున్న సింగరేణి సంస్థ

- న్యాయమూర్తి ఉత్తరులను పక్కకు తోసి రాయబారాలకు దిగుతున్న అధికారులు
- మాట వింటే అగ్రిమెంట్ వినకపోతే న్యాయస్థానాన్ని కూడా డిస్ అగ్రిమెంట్
- హై కోర్ట్ ఆర్డర్ ను పాటించకుండా అక్రమంగా భూమి ఆక్రమణకు ప్రయత్నం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 05:** సుందిల్ల గ్రామ భూముల లో సింగరేణి రామగుండం ఏరియా-వన్ వారి అధికారుల ఇష్టరాజ్యం గా వ్యవహరిస్తున్నారు. రైతుల హక్కులను, కోర్టు ఆర్డర్లను కాలరాస్తూ వారి అవార్డుల కోసం రైతులను రోడ్డున పడేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. సుందిల్ల గ్రామ శివారు భూముల్లో సుమారు 1927.13 హెక్టర్ భూములలో సింగరేణి జి.డి.కె.-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పనులను 2018 సంవత్సరంలో మొదలుపెట్టారు ఆ 1927.13 హెక్టర్ ఎకరాలలో కొంతమేర భూమి సింగరేణి పేరున ఉండగా కొంత భూమి రైతులకు చెందిన భూమి దాన్ని ఎలాంటి భూసేకరణ చేయకుండా రైతులను భూముల వద్ద నుండి వెల్లగొట్టేందుకు సింగరేణి ప్రయత్నించగా 2021 సంవత్సరంలో ఆ భూమికి చెందిన కొంత మంది రైతులు కోర్టును ఆశ్రయించేగా పలు సర్వే నెంబర్లకు కోర్టు సింగరేణి సంస్థకు స్టేటస్ కో జారీ చేసింది, కోర్టు రైతులను ఇబ్బంది పెట్టొద్దు అని తెలిపిన వాళ్లు పలు సందర్భాలలో రైతులను ఇబ్బందికి గురి చేస్తూనే ఉన్నారు ఇది ఇలా ఉండగా 2022 సంవత్సరంలో ఓపెన్ కాస్ట్ ఫైవ్ ప్రాజెక్టు మొదలై ఉత్పత్తి ప్రారంభించారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా సింగరేణి రైతులతో దాగోజులాడుకుంటూ వస్తుంది రెండు సంవత్సరాల కాలయాపన తర్వాత వారికి ఉత్పత్తి కావాలంటే ఈ భూములు అవసరంగా మారాయి దాని దృష్టిలో పెట్టుకొని 419 సర్వేనెంబర్ లో పనులు ప్రారంభించేందుకు గత 15 రోజులుగా సింగరేణి అధికారులు రైతులని ఇబ్బంది గురి చేస్తున్నారు రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండా కోర్టు ఆర్డర్ వస్తే మీకు డబ్బులు ఇస్తామని అగ్రిమెంట్లు చేయిస్తున్నారు వినని వారి భూములలో కోర్టు ఆర్డర్ ఉండగా కూడా మైనింగ్ పనులు మొదలుపెట్టారు రైతులు ఎంత వాదించిన మా వ్యవహారం ఇలాగే ఉంటుందన్నట్టుగా సింగరేణి సంస్థ అధికారులు తీరుంది ఇకనైనా అధికారులు గౌరవ హైకోర్టు ఉత్తర్వులు అనుసరిస్తూ వారి భూములను అన్యాయంగా లాక్కోవడం ఆపేయాలని రైతులు కోరుతున్నారు..

# కమలాపూర్ రెవెన్యూ కార్యాలయంలో మళ్ళీ లంచాల దందా

- సామాన్య మధ్యతరగతి జనం వద్ద డబ్బులు వసూలు





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** కమలాపూర్ మండలంలోని ఓ గ్రామ రైతు దగ్గర లంచం తీసుకుంటూ గత ఎమ్మార్వో మాధవి ఏసీబీకి చిక్కి ఏడాది గడవక ముందే కమలాపూర్ రెవెన్యూ కార్యాలయంలో లంచాల దందా మళ్ళీ కొనసాగుతూనే ఉంది. అవినీతి మరకలు ఇంకా పోకముందే మామూళ్లకు అలవాటు పడ్డ ఆఫీసర్లు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో 6,7,8 వార్డుల్లో 40 కుటుంబాలు గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయి. వీరంతా కొద్ది సంవత్సరాల క్రితం భూములు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. అయితే వీరికి ఎలాంటి డాక్యుమెంట్స్ లేకపోగా దీన్ని ఆసరా చేసుకున్నావు మాజీ ప్రజాప్రతినిది కమలాపూర్ ఎమ్మార్వో ఆఫీస్ లోని ఆఫీసర్లతో మూలాఖత్ ఐ నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల స్థలాల భూమిని పట్టా చేసుకొని పాస్ బుక్ సంపాదించాడు. అసలు వాస్తవంగా ఇళ్ల స్థలాల భూమిని గాని, గ్రామ కంఠంలో ఉన్న భూములను గాని రెవెన్యూ ఆఫీసర్లు రిజిస్ట్రేషన్ చేయకూడదు... కానీ ఆఫీసర్ అవన్నీ మర్చిపోయి అప్పనంగా మూడు సర్వే నంబర్లలో రెండు ఎకరాల ఆరు గుంటల భూమిని ఆ మాజీ సర్పంచ్ కు పట్టా పాస్బుక్కు రూపంలో జారీ చేశారు. ఈ విషయం కాస్త స్థానిక కాలనీవాసులకు తెలియడంతో ఇదేంటని కమలాపూర్ తాసిల్దార్ కి వెళ్లి ప్రశ్నించారు. నిర్లక్ష్యపు సమాధానం చెప్పిన వారు మాకేం తెలియదు అంటూ భూకైంచారు. దీన్ని సీరియస్ గా తీసుకున్న కాలనీవాసులు కొందరు ఇన్ఫర్మేషన్ లాగి సంబంధిత అధికారి, మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేశారు. ఇండ్ల స్థలాల భూమిని పట్టా పాస్బుక్ ఎట్లా జారీ చేస్తానని ఆగ్రహం చేస్తున్న కాలనీవాసులు వెంటనే రెవెన్యూ ఆఫీసర్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, పట్టా పాస్బుక్ జారిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇవాళ కాలనీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. మా భూములు మాకు ఇవ్వాలంటూ నినాదాలు చేసినవారు కలెక్టర్కు సీపీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇట్లాంటి సంఘటన మరెక్కడ జరిగినప్పటికీ కమలాపూర్ జరిగిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సి ఉండగా బాధితులు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆఫీసర్ల తీరును తప్పుపడుతున్నారు.

# కుల గణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు

- మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు
- సర్వేను పారదర్శకంగా.. శాస్త్రీయంగా నిర్వహించాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 05:-** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో కోరారు.ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు. కులగణన సర్వే ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఇంటింటికెళ్లి వివరాలను సేకరించాం. ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించాం. అయినా.. కొందరు పనిగట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ను అశాస్త్రీయంగా నిర్వహించింది. పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసింది. సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేకపోయారు. శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు. ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు. అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం ఎంత వరకు సమంజసం' అంటూ ప్రశ్నించారు.ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికీ.. ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే. మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం. రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం. కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధిని నిరూపించుకుంటాం. మరి.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా..?' అంటూ ప్రశ్నించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశాం. అందులో కుల గణన కూడా ఒకటి. అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నా. మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు' అని ప్రతిపక్షాలకు సూచించారు.

# బీరప్ప స్వామి దేవాలయాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి...

- జిల్లా కురుమ సంఘం నేతలు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి5(ది క్రైమ్ న్యూస్):** జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ భవన్‌లో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ రామడుగు మండలం కొక్కరకుంట గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామి దేవాలయము, ముందు ఉన్న బెస్త బోయిలు మరియు పందిరి ధ్వంసం చేసి ఎంపీ బండి సంజయ్ నిధులతో బోర్ వేసిన బోరుబావి, మోటర్ , పైపులు తీసి కరెంటు వైర్లు మోటారు వేర్వేరుగా చేసి,బోరు మొత్తం కూల్చినారు అని.కొక్కరకుంట గ్రామానికి చెందిన భూస్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తౌటు లింగారెడ్డి, రాంరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వీరు అందరూ కలిసి కొందరి కిరాయి దుండగులను తీసుకొని వెళ్లి ఆదివారం, సోమవారం రోజున మా యొక్క కులదైవం శ్రీ బీరప్ప స్వామి గుడిని కూల్చినారు అన్నారు.ఈ విషయం రామడుగు మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుకూడా చేయడం జరిగిందని అన్నారు.ఈ విషయం తెలుసుకొని న్యాయం కోసం రామడుగు మండలంలోని వెదిర ఎక్స్ రోడ్ లో శాంతియుతంగా నిరసన తెలియ జేసినాము. కానీ రామడుగు మండల పోలీస్ యంత్రాంగం శ్రీ బీరప్ప స్వామి దేవాలయం కూలగొట్టిన వారిని విడిచిపెట్టినారుఅని. న్యాయంకోసం శాంతియుతంగా న్యాయ పోరాటానికి సిద్ధమైన మా కురుమ కులస్తులపై కేసులు పెట్టారని తెలిపారు. దీని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గుడి కూలగొట్టిన వారిని విడిచిపెట్టి శాంతియుతంగా నిరసన చేసిన వారి మీద కేసులు పెట్టినారు అని అన్నారు.జిల్లా యంత్రాంగం స్పందించి మా యొక్క కురుమ కుల దైవం శ్రీ బీరప్ప స్వామి దేవాలయం గుడిని పునర్నిర్మానం చేపట్టాలని కోరారు. ఇప్పటికి అనేకమార్లు మండల జిల్లా యంత్రాంగం తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్టుంది. కొక్కరకుంట కురుమ కులస్తుల పట్ల అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అని, శ్రీ బీరప్ప స్వామి దేవాలయం కూల్చిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.లేనిచో జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మీడియా సమావేశం అనంతరం ఆర్డిఓ మరియు కరీంనగర్ పోలీస్ రూరల్ ఏసిపి లను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య, సహాయ కార్యదర్శి జూలపల్లి రఘునందన్, మేకల నర్సయ్య, ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్, జిల్లా కురుమ యువత అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, జిల్లా విద్యా కమిటీ అధ్యక్షులు పోలె శ్రీనివాస్, ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఒగ్గరి రాజు, కురుమ పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య, కురుమ విద్యార్థి సంఘం అధ్యక్షులు సేవల అక్షయ్ కుమార్, విద్యా కమిటీ ప్రధాన కార్యదర్శి దయ్యాల వీరేశం, కర్రె శ్రీనివాస్, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కర్రె శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పబ్బల వీరయ్య, ఎగుర్ల రాంబాబు, దయ్యాల బీరయ్య, మేకల నారాయణ, ఇరుమల్ల మల్లేశం, నాగం మల్లయ్య, ఏముండ కనకయ్య, నాగం బీరయ్య, ఏముండ నర్సయ్య, ఏముండ లచ్చయ్య నాగం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపగల విద్యార్థికి ప్రశంసల వెల్లువ...




**హుజురాబాద్ ఫిబ్రవరి 5 (ది క్రైమ్ న్యూస్):** మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థాయి బహుమతి పొందిన పెద్దపాపయ్య పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పాకాల యశ్వంత్ రెడ్డిని ఆ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ విద్యార్థిని అనునిత్యం గైడ్ చేసి మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిపిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఆవుల పద్మశ్రీ ని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుగుణ, ఆవుల పద్మశ్రీ, బేతి తిరుపతి రెడ్డి,మందుల వెంకట రమణారెడ్డి, మావిడాల సతీష్ కుమార్, ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, మంద రమేష్ బాబు,దూడ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో రోహిత్ శర్మ

## ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై నిర్ణయం

## సమయం కావాలని బోర్డును కోరిన రోహిత్



భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై తన నిర్ణయం ప్రకటించనున్నట్లు సమాచారం. రిటైర్మెంట్ కాకపోయినప్పటికీ, జట్టు కెప్టెన్సీ విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇప్పటికే బోర్డు ఈ దిశగా సంకేతాలు రోహిత్ కు పంపినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించన నేపథ్యంలో ఈ విషయాలపై చర్చ జరిగినట్లు బోర్డు వర్గాల సమాచారం. తన ఫ్యూచర్ ప్లాన్ల గురించి మరింత సమయం కావాలని రోహిత్ కోరగా, బోర్డు దానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. వెటరన్లు రోహిత్, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారు. ఇప్పటికే టీ20ల నుంచి వీరు ముగ్గురు వైదొలిగారు. 2027 వన్డే ప్రపంచకప్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జట్టును రూపొందించాలని బీసీసీఐ కృత నిశ్చయంతో ఉంది. దీంతో రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికను త్వరగా తేలిస్తే, బోర్డు త్వరగా నిర్ణయం తేల్చుకునే అవకాశముంది. ఇక రోహిత్ వారసునిగా చాలామంది పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందరికంటే మిన్నగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను రెండు ఫార్మాట్లలోనూ కెప్టెన్ గా చేయాలని భావించినా అతని ఫిట్ నెస్ లెవల్ జట్టును ఆందోళన పరుస్తోంది. ఐదు టెస్టుల సిరీస్ లాంటి సుదీర్ఘ టోర్నీకి తను నాయకత్వం వహించగలడా..? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో బోర్డు మరిన్ని ప్రత్యమ్నాయాలపై ఫోకస్ పెట్టింది. బుమ్రా తర్వాత బోర్డు యువ ప్లేయర్ శుభమాన్ గిల్ పేరును పరిశీలిస్తోంది. అయితే అతడి ఫామ్ కలవరపరుస్తోంది. ఇటీవల ఆస్ట్రేలియా టూర్లో రీ ఎంట్రీ ఇచ్చిన గిల్ ఘోరంగా విఫలమయ్యాడు. తననుతాను నిరూపించుకున్నట్లయితేనే కెప్టెన్సీ దక్కే అవకాశముంది. గిల్ తర్వత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్, కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ పై బోర్డు ఫోకస్ పెట్టింది. జైస్వాల్ వన్డేల్లో నిరూపించుకోవాల్సి ఉంది. టెస్టుల్లో ఇప్పటికే తన సత్తా చాటాడు. రోహిత్ రిటైర్ అయితే, అతని వారసుడిగా వన్డేల్లో జైస్వాల్ ఆడుతాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో యుక్త వయసులోనే పగ్గాలు అప్పగించి, బోర్డు సాహసం చేస్తుందా అనేది చూడాలి. ఇక పంత్.. నిలకడలేమి అతనికి మైనస్ గా మారే అవకాశముంది. పరిస్థితులతో సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్లు ఆడే పంత్ ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పగించడంపై బోర్డు మల్లగుల్లాలు పడుతుంది. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ టోర్నీ తర్వాత టీమిండియా కొత్త కెప్టెన్ పై అవగాహన వచ్చే అవకాశముంది.



## ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్ కు అభిషేక్

### జెట్ స్పీడ్‌లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్ళాడు

ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్?లో అదరగొట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్? క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్?, 829 పాయింట్లతో ఈ ర్యాంక్?కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్?లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్?కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్?లో వెస్టిండీస్? బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్?లో ఉన్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్? రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్?లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్? జస్ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్? స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.



# రోహిత్, కోహ్లీపైనే అందరి దృష్టి


## ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో రానించేనా?

## భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా భావిస్తున్న భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య తొలివన్డే గురువారం నాగ్‌పూర్? వేదికగా జరగనుంది. టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన టీమ్?ఇండియా వన్డేల్లో కూడా అదే ఆధిపత్యం చలాయించాలని కోరుకుంటోంది. అయితే టీ20ల కంటే భిన్నమైన బ్యాటింగ్ లైనప్‌తో వన్డేల్లో భారత జట్టు బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఆటగాళ్ల ఫామ్, ఫిటినెస్‌పై ఈ సిరీస్ ద్వారా టీమ్‌మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే ఈ సిరీస్‌లో అందరి దృష్టి నెలకొంది. గత నెలలో జరిగిన రంజీ ట్రోఫీలో కూడా ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విఫలమయ్యారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, రోహిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మాత్రమే వీరిద్దరూ ఆడారు. అందులో రోహిత్ రెండు అర్ధశతకాలు నమోదు చేయగా, కోహ్లీ విఫలమయ్యాడు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఇప్పటికే టీ20ల నుంచి రిటైరైన రోహిత్, కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తమ వన్డే భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శుభమన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్? రాహుల్, రిషభ్ పంత్ మధ్య పోటీ నెలకొంది. పంత్ గైర్హాజరీలో 2023 వరల్డ్‌కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. మిడిల్ ఆర్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం కోసం రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ మధ్య పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని వన్డే జట్టులో కూడా చేర్చారు. కులదీప్, వరుణ్ చక్రవర్తి ఇద్దరిలో ఒకరికే తుదిజట్టులో చోటు దక్కవచ్చు. ఇక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ విభాగాన్ని పరిశీలిస్తే టీ20 సిరీస్ ఆడిన భారత జట్టుకు వన్డేల్లో ఆడనున్న భారత జట్టుకు అనేక మార్పులు ఉండగా, ఇంగ్లాండ్ మాత్రం ఒక్క జో రూట్ మినహా టీ20ల్లో ఆడిన బ్యాటర్లతోనే బరిలోకి దిగనుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా, నవంబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ల్లో ఇంగ్లాండ్ ఓటమిపాలైంది. వికెట్ కీపర్ జేమీ స్మిత్ గాయం కారణంగా తొలి రెండు వన్డేలకు దూరం కానున్నాడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు మ్యాచ్ ఆరంభం కానుంది. వెన్ను నొప్పికి గురైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇక అతడి ప్లేసులో ఇంగ్లాండ్‌తో 5 టీ20ల సిరీస్‌లు అద్భుతంగా రాణించిన.. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు. ఈ మేరకు వరుణ్ చక్రవర్తిని భారత జట్టులోకి చేరుస్తూ బీసీసీఐ అధికారిక ప్రకటన చేసింది.వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న బుమ్రా.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ఫోకస్ చేసింది. మరో వారం రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం తుది జట్టును బీసీసీఐ.. ఐసీసీకి అందజేయాల్సి ఉంది. మరి అప్పటిలోపైనా.. బుమ్రా అందుబాటులోకి వస్తాడా? లేదా? అన్నది ఉత్కంఠగా మారింది.ఇక ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన 5 మ్యాచుల టీ20 సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఏకంగా 9.85 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ముఖ్యంగా రాజ్‌కోట్ టీ20లో ఐదు వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. దీంతో అతడిని వన్డే సిరీస్‌కు కూడా ఎంపిక చేశారు. ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఈనెల 6న నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. ఇప్పటికే భారత జట్టు నాగ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ ప్రారంభించింది.

# టీ20ల్లో రషీద్ ఖాన్ నయా ప్రపంచ రికార్డు

## 632 వికెట్లు పడగొట్టిన పిన్న వయస్కుడు



ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న %యా%20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్?. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరఫున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమస్టిక్ క్రికెట్?తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు. "పదేళ్ల ముందు నేను ఈ రికార్డును సాధిస్తానని అస్సలు అనుకోలేదు. టేబుల్‌లో టాపర్‌గా నిలిచినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. డీజే (డ్వేన్ బ్రావో) టీ20ల్లో అత్యుత్తమ బౌలర్. తనను అధిగమించడాన్ని నేను ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. మున్ముందూ కూడా ఇలానే కొనసాగేందుకు నేను ప్రయత్నిస్తాను" అని రషీద్ మ్యాచ్? తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అఫ్గానిస్థాన్? జట్టులో కీలక ప్లేయర్?గా రాణిస్తున్న రషీద్‌కు ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత్‌లోనూ ఫుల్? ఫ్యాన్? ఫాలోయింగ్? ఉంది. 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రషీద్ ఖాన్ గత 9ఏళ్లుగా తమ టీమ్?కు ఎన్నో గొప్ప విజయాలను అందించాడు. ముఖ్యంగా తెలుగులోనూ మంచి ఫ్యాన్? బేస్? సొంతం చేసుకున్నాడు. ప్రముఖ ఐపీఎల్? ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇతడు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ పెళ్లి వేడుకకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు మహమ్మద్ నబీ, ముజీబ్ అర్ రెహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ తదితరులు హాజరయ్యారు.

# స్పోర్ట్స్



## రాహుల్ ద్రవిడ్ కారుకు రోడ్డు ప్రమాదం..

### గూడ్స్ ఆటో ఢీ కొన్న కారు

టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తోన్న కారు, ఓ గూడ్స్ ఆటో ఢీ కొన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల.. ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో.. రోడ్డుపై ఆటో డ్రైవర్‌తో ద్రవిడ్ వాగ్వాదానికి దిగడం కనిపిస్తోంది. ఇది చిన్న ప్రమాదమే కావడంతో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదానికి కారణం.. ద్రవిడ్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా లేదా ఆటో డ్రైవర్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. బెంగళూరులోని బిజీ ఏరియా కన్నింఘమ్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ లో ఆటో డ్రైవర్ వెనక నుంచి స్పీడ్ గా వచ్చి ఢీ కొట్టాడని, ద్రవిడ్ చెప్పినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి 11 సెకన్ల వీడియో వైరల్ గా మారింది. వీడియోలో.. ద్రవిడ్ కారులో నుంచి దిగి.. తన కారుకు జరిగిన డ్యామేజ్ ను పరిశీలించి, అనంతరం డ్రైవర్ ను కన్నడ భాషలో ప్రశ్నిస్తున్నట్లుగా కనిపించింది. డ్రైవర్.. యాక్సిడెంట్ ఎలా చోటు చేసుకుందో వివరిస్తున్నట్లుగా కూడా ఈ వీడియోలో ఉంది. హై గ్రౌండ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జురిడిక్షన్ లో ఈ యాక్సిడెంట్ చోటు చేసుకుంది. కానీ ఇంకా దీనిపై అఫీషియల్ గా కంప్లైంట్ రిజిస్టర్ కాలేదని తెలిసింది. ప్రస్తుతానికి ద్రవిడ్ ఆటో డ్రైవర్ కాంటాక్ట్ నెంబర్ తీసుకుని, అక్కడి నుంచి వెళ్లిపోయారట. గతంలో (2018లో) రాహుల్ ద్రవిడ్, బెంగళూరుకు చెందిన ఓ సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు సంస్థ తనను రూ.4 కోట్ల రూపాయల మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ పలువురు స్పోర్ట్స్ పరన్స్ తో పాటు ఇతర సెలబ్రిటీలను మోసం చేసినట్లు వార్తలు రాగా.. వారిలో రాహులే మొదటగా బయటకు వచ్చి తాను మోసపోయినట్లు కంప్లైంట్ ఇచ్చినట్లు ఉంది. టీమిండియాకు మరో వీరేంద్ర సెహ్వాగ్ దొరికాడు

## అభిషేక్ శర్మ సెహ్వాగ్ తరహాలోనే ఆడుతున్నాడు

### మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కితాబు

టీమిండియాకు మరో వీరేంద్ర సెహ్వాగ్ దొరికాడని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ మాజీ డాషింగ్ ఓపెనర్ తరహాలోనే ఆడుతున్నాడని, అతి త్వరలోనే అతను సెహ్వాగ్‌లా మూడు ఫార్మాట్లలో రాణిస్తాడని కొనియాడాడు. ఇంగ్లండ్‌తో ఐదో టీ20లో అభిషేక్ శర్మ(54 బంతుల్లో 7 ఫోర్లు, 13 సిక్సలతో 135) విధ్వంసకర శతకంతో చెలరేగిన విషయం తెలిసిందే. తనకే సాధ్యమైన హిట్టింగ్‌తో విరుచుకుపడిన అభిషేక్ శర్మ 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ, 35 బంత్తుల్లోనే శతకం సాధించాడు. ఈ క్రమంలోనే టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక సిక్సలు, వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. దాంతో ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా అభిషేక్ శర్మ బ్యాటింగ్ గురించి మాట్లాడిన హర్భజన్ సింగ్.. అతని బ్యాటింగ్‌ను వీరేంద్ర సెహ్వాగ్‌తో పోల్చాడు. 'అభిషేక్ శర్మను త్వరలోనే మనం మూడు ఫార్మాట్లలో ఓపెనర్‌గా చూడబోతున్నాం. అతను టెస్ట్‌ల్లో కూడా దూకుడుగా ఆడగలడు. రంజీ ట్రోఫీలో పంజాబ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అభిషేక్ శర్మ తనదైన రోజున చెలరేగి మ్యాచ్ గమనాన్నే మార్చేస్తాడు. గతంలో వీరేంద్ర సెహ్వాగ్, వివ్ రిచర్డ్స్ ఇలానే దూకుడుగా ఆడేవారు. ప్రస్తుతం ట్రావిస్ హెడ్ కూడా ఇదే తరహా బ్యాటింగ్ చేస్తున్నాడు. త్వరలోనే అభిషేక్ శర్మ కూడా టెస్ట్‌ల్లో సెహ్వాగ్‌లా దూకుడుగా ఆడనున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యర్థుల నుంచి మ్యాచ్‌ను లాగేసుకునే సెహ్వాగ్ లాంటి ఆటగాడు జట్టుకు ఎప్పుడూ అవసరమే. అలాంటి సత్తా అభిషేక్ శర్మకు ఉంది.బ్యాటర్‌గానే కాకుండా అభిషేక్ శర్మ బౌలింగ్‌లోనూ రాణించగలడు. అతన్ని కలిసిన ప్రతీసారి నేను బౌలింగ్ గురించే మాట్లాడుతాను. ఎందుకంటే అతనిలో మంచి స్పిన్నర్ ఉన్నాడు. అతనికి ఇష్టమైన బ్యాటింగ్‌ను ఎలాగూ సాధన చేస్తాడు. ఆ విషయంలో అతనికి తిరుగులేదు. కానీ బౌలర్‌గా మాత్రం అతను చాలా ప్రాక్టీస్ చేయాలి. లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా ఎదిగే నైపుణ్యం అతనిలో ఉంది. కష్టపడే తత్వం కూడా ఎక్కువే కాబట్టి బౌలింగ్‌పై ఫోకస్ పెట్టాలని చెప్పాను.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

# విశ్వేజి



## ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!

చాలామంది నేటి రోజుల్లో అందం కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. రకరకాల మాయిశ్చరైజింగ్ ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నారు. అంతే కాదు చాలా యాంటీ ఏజింగ్ క్రీములను కూడా ఉపయోగిస్తున్నారు. ముఖం మీద ముడతలు రాకుండా, అకాల వృద్ధాప్యం రాకుండా చాలా జాగ్రత్తలే తీసుకుంటున్నారు. అయితే వృద్ధాప్యం త్వరగా రాకుండా నివారించటం కోసం కొన్ని రకాల ఆయిల్స్ వాడుతున్నారు. అటువంటి వాటిలో ఒక బెస్ట్ ఆయిల్ గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం. గంధపు నూనెతో చాలా లాభాలు గంధపు నూనె యాంటీ ఏజింగ్ ఆయిల్ గా చాలా బాగా పని చేస్తుంది. గంధపుచెట్టు నుండి గంధపు నూనెను తయారు చేస్తారు. గంధపు చెక్కల నుండి తయారయ్యే ఈ సుగంధ భరితమైన గంధపు నూనె మన చర్మ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది.. ఈ నూనె అన్ని శారీరక, మానసిక రుగ్మతల యొక్క చికిత్సల కోసం ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తారు. గంధపు నూనెను మానసికంగా మనం రిలాక్స్ అవ్వటానికి ఉపయోగిస్తారు. %ూశ్రీంశీ =ముస% సినిమానే అనుకున్నాం..పాటలు కూడా ఇంత దారుణంగా ఉన్నాయ్ ఏంటీ బ్రో..! గంధపు నూనె సహజమైన మాయిశ్చరైజర్ గంధపు నూనె ఒక అద్భుతమైన సహజమైన మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది. గంధపు నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంపై వచ్చే రాష్ మరియు వాపు వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుతుంది.అన్నిటికంటే ముఖ్యంగా గంధపు నూనెలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఏజింగ్ లక్షణాలు త్వరగా రాకుండా కాపాడతాయి. చర్మానికి, జుట్టుకు బెస్ట్ గంధం నూనె గంధపు నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ తో పాటు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన ముఖంపై వచ్చే మొటిమలను నయం చేయడానికి చర్మం పై ఉన్న మచ్చలు, మరకలను తొలగించడానికి ఉపయోగపడతాయి. గంధపు నూనెలో ఆస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. చర్మానికి, జుట్టుకి, ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి మాత్రమే కాకుండా దీనిని అందం ఇనుమడింప చేయడానికి కూడా ఉపయోగిస్తారు. %ూశీషవతీవస దీఎ% గంధపు నూనెతో ఈ సమస్యలకు పరిష్కారం గంధపు నూనెతో ఎగ్జిమా, సోరియాసిస్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి . ఇది చర్మం యొక్క అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. త్వరగా ముసలితనం రాకుండా చేస్తుంది . గంధపు నూనెను రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . కాబట్టి అనేక సమస్యలకు గంధపు నూనె చక్కని పరిష్కారం. వాడే ముందు. కాస్త చేతికి రాసుకుని టెస్ట్ చేసుకున్నాకే మీ స్కిన్ కు సరిపడితేనే వాడండి.

# ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్.. తినటం మానేయండి!



క్యాన్సర్ ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రస్తుతం మన దేశంలో కూడా క్యాన్సర్ బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. అయితే క్యాన్సర్ రావడానికి గల కారణాలను ఇది అని వైద్యులు చెప్పలేని పరిస్థితి ఉంది. మనం తీసుకుంటున్న ఆహారం, మన జీవనశైలి విధానం, చెడు అలవాట్లు ఇలా రకరకాల కారణాలతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు .అయితే క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే క్యాన్సర్ రాకుండా ముందుగా జాగ్రత్తగా ఉండడం అవసరం. ఈ ఆహారాలను తింటే క్యాన్సర్ రిస్క్ క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే కొన్ని ఆహారాలను తినకుండా ఉంటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఆ ఆహారాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. క్యాన్సర్ రిస్కు తగ్గాలంటే ప్రాసెస్ చేసిన మీట్ ను తినకుండా ఉండాలి. ప్రాసెస్ చేసిన మీట్ లో ప్రిజర్వేటివ్స్ తో పాటు నైట్రేట్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అందుకే క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ మీట్ తినకుండా ఉండాలి. %ూశ్రీంశీ =ముస% పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..! క్యాన్సర్ రావద్దంటే ఇవి తినొద్దు అంతేకాదు డీప్ ఫ్రై చేసిన ఆహారాలను తినకుండా ఉంటే మంచిది. నూనెలో డీప్ ఫ్రై చేసిన ఆహారాలు మన శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు పెరిగేలా చేస్తాయి .ఇది ఒబేసిటీకి దారితీస్తుంది. ఒబేసిటీ బారిన పడిన వారికి క్యాన్సర్ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఫ్రెంచ్ ఫ్రైస్ , డీప్ ఫ్రై చేసిన ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలి. ఈ అలవాట్లకు దూరంగా ఉండాలి క్యాన్సర్ రాకుండా ఉండాలంటే మద్యపానానికి దూరంగా ఉండాలి. మద్యపానం ఆరోగ్యానికి హానికరం. దీనివల్ల క్యాన్సర్ రిస్క్ కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక మద్యపానానికి దూరంగా ఉండాలి .ఇక క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే స్మోకింగ్ మానుకోవాలి. స్మోకింగ్ అనేది చాలా చెడ్డ అలవాటు. దీనివల్ల క్యాన్సర్ రిస్క్ పెరుగుతుంది. ముఖ్యంగా గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కనుక స్మోకింగ్ మానుకోవాలి. %చీవష్ ళ్ఖుం% ఇవి తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం పాస్తా, మైదాతో చేసిన బోండాలు, పరోటాలు వంటివి తినడం మంచిది కాదు. క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే షుగర్ ఫుడ్స్ ను ఎక్కువగా తినకూడదు. చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాలు, పానీయాలలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే గుణాలు ఉంటాయి. వీటిని తీసుకోకుండా ఉండడమే మంచిది. రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్ తినకూడదు. రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్ లో గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ ను పెంచి క్యాన్సర్ రిస్క్ పెంచుతుంది. %=వషీఎవఅంవం ఖీశీ ౕశీబ% "ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!" క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఇవి దూరం పెట్టండి క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే పాల ఉత్పత్తులను దూరంగా ఉంచాలి. పాలు పాల ఉత్పత్తులలో అధిక కేలరీలు ఉంటాయి ఇవి ఇన్సులిన్ లెవెల్స్ ను పెంచుతాయి దీనివల్ల ప్రొస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పాల పదార్థాలకు దూరంగా ఉండాలి క్యాన్సర్ రాకుండా ఉండాలంటే రెడ్ మీట్ తక్కువ తినాలి. రెడ్ మీట్ లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి ఇవి ఒబేసిటీతో పాటు క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతాయి.

## హీరో, హీరోయిన్స్ సిక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!



చద్దన్నం.. ఈ పేరు వింటేనే చాలా మందికి నోరూరిపోతుంది. పల్లెటూర్లలో ప్రతి ఒక్కరికీ చద్దన్నం సుపరిచితమే. రాత్రి మిగిలిన అన్నాన్ని నీళ్లలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. దీన్ని పేదవాడి ఆహారంగా చాలా మంది భావిస్తారు. కానీ చద్దన్నంలో పోషకాలు అధికంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిని ఇప్పుడు సినీ నటీనటులు సైతం ఉదయాన్నే తింటున్నారు. జగపతిబాబు, సమంత, నిధి అగర్వాల్‌తో సహా పలువురు ప్రముఖులు కొన్ని సందర్భాల్లో వారే స్వయంగా వెల్లడించారు. చద్దన్నం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. చద్దన్నంలో పోషకాలు: చద్దన్నంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా, ఇది విటమిన్ బి12 కు గొప్ప మూలం. దీనిలో విటమిన్ బి, ఐరన్, పొటాషియం , కాల్షియం వంటి ఖనిజాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, చద్దన్నంలో ప్రోబయోటిక్స్ కూడా ఉంటాయి, ఇవి జీర్ణక్రియకు సహాయపడతాయి. చద్దన్నం తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు: %=వషీఎవఅంవం ఖీశీౕశీబ% "ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్.. తినటం మానేయండి!" చద్దన్నంలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది మలబద్ధకం , ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. చద్దన్నం శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఇది వేసవిలో వడదెబ్బను నివారించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది వివిధ రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. %ూశీషవతీవస దీఎ% చద్దన్నంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, ఇది ఎముకలను బలపరుస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దీనిలోని పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనిలో ఉండే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. జుట్టుకు పోషణను అందిస్తుంది , దానిని బలపరుస్తుంది. చద్దన్నం ఎలా తయారవుతుంది? రాత్రి వండిన అన్నాన్ని నీటిలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. ఇలా నానబెట్టడం వల్ల అన్నంలో కొన్ని మార్పులు జరుగుతాయి, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం మంచిది. మీరు దీన్ని పెరుగుతో లేదా నీళ్లతో కలిపి తినవచ్చు. మీరు కావాలంటే కొంచెం ఉప్పు మరియు ఉల్లిపాయ కూడా కలుపుకోవచ్చు.


## మంట పెడుతున్న మూత్రం.. క్యాన్సర్ లక్షణామే?

ప్రతి ఏటా ఫిబ్రవరి 4న వరల్డ్ క్యాన్సర్ డే నిర్వహించబడుతుంది. ప్రజల్లో క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, ఈ ప్రాణాంతక వ్యాధితో పోరాడటానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను బలపేతం చేయడం దీని వెనుక ఉన్న ఉద్దేశం. చెడు ఆహారపు అలవాట్లు చెడు జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడుతున్నవారి సంఖ్య భారీగా పెరుగుతుంది. ఈ ప్రాణాంతక వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించగలిగితే దీనిని విజయవంతంగా జయించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాలు కోల్పోక తప్పదు.అయితే ప్రారంభ దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తుపట్టడం అంత ఈజీ కాదు. ఎందుకంటే 99 శాతంమందికి అవి క్యాన్సర్ లక్షణాలు అని తెలియదు. క్యాన్సర్ వస్తే కనిపించే లక్షణాలు ఇవే: బరువు తగ్గిపోవడం అమెరికన్ క్యాన్సర్ సొసైటీ తెలిపిన వివరాల ప్రకారం..క్యాన్సర్ సోకినవారిలో చాలామంది వేగంగా బరువు తగ్గిపోతుంటారు.పాంక్రియాస్, కడుపు, ఊపిరితిత్తులు, అన్న వాహిక క్యాన్సర్ లు వచ్చినప్పుడు ఇలా జరుగుతుంటది. "ఏప్రిల్ లో ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొట్టే రాశులవారు వీరేనన్న శని!" తరచూ జ్వరం క్యాన్సర్ రోగుల్లో జ్వరం అనేది సాధారణ లక్షణం. క్యానర్స్ పుట్టిన దగ్గర నుంచి ఇతర అవయువాలకు వ్యాప్తి చెందేటప్పుడు జ్వరం వస్తుంది. క్యాన్సర్ లక్షణాల్లో అలసట కూడా ఒకటి. విశ్రాంతి తీసుకున్నా కూడా రోగులు అలసట నుంచి బయటపడలేరు. లుకేమియా వంటి కొన్ని క్యాన్సర్ లలో అలసటే తొలి లక్షణం. పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్లు రక్తహీనతకు కారణమవుతాయి. చర్మ మార్పులు చర్మంపై కొత్త మచ్చలు, పుట్టుమచ్చలలో మార్పులు లేదా చర్మం రంగు మారడం వంటివి క్యాన్సర్ యొక్క లక్షణాలు కావచ్చు. %ూశీషవతీవస దీఎ% గాయాలు మానకపోవడం శరీరంపై ఏర్పడిన గాయాలు చాలా కాలం పాటు మానకపోతే అది క్యాన్సర్ సంకేతంగా పరిగణించబడుతుంది.

# మార్కెట్

## నిర్మలమ్మ ప్రకటనతో స్టాక్ అప్పర్ సర్క్యూట్..

### ఆ షేరు వెనక ఇన్వెస్టర్స్ పరుగులు..



5 రోజుల కిందట కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలకమైన బడ్జెట్ ప్రసంగాన్ని చేశారు. ఈ క్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి అనేక రంగాలకు ఎలాంటి ప్రయోజనాలను కల్పిస్తున్నారో అందులో ప్రకటించారు. ఆర్థిక మంత్రి తీసుకున్న కొన్ని నిర్ణయాలు సంబంధిత రంగాలకు చెందిన కంపెనీల షేర్లపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఒక పెన్నీ స్టాక్ ధర నిరంతరాయంగా పెరగటం అందరి దృష్టిని మార్కెట్లో ఆకర్షిస్తోంది. చాలా మంది దేశీయ ఇన్వెస్టర్లు తక్కువ సమయంలో ఎక్కువ రాబడులను కోరుకుంటూ నిరంతరాయంగా మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్స్ కోసం వెతుకుతూనే ఉంటారు. అలాంటి వారు ప్రస్తుతం బడ్జెట్లో నిర్మలమ్మ అందించిన వరంతో పెరుగుతూపోతున్న ఏకేఐ ఇండియా కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు పరిగెడుచున్నారు. దీంతో వరుసగా నాలుగు రోజులుగా దీని కారణంగా కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకుతున్నాయి. "అప్పట్లో 5 పైసలు, ఇప్పుడు 20 రూపాయలు.. ఇన్వెస్టర్లకు 400% లాభం ఇచ్చిన పెన్నీ స్టాక్.." నేడు ఇంట్రాడేలో ఏకేఐ ఇండియా కంపెనీ షేర్లు 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకటంతో ఒక్కో షేరు రూ.12.16 స్థాయికి చేరుకుంది. వాస్తవానికి బడ్జెట్ ముందు రోజున కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.10.5 వద్ద ఉంది. అయితే ఫిబ్రవరి 1 నుంచి కంపెనీ షేర్లు 22 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. దీనికి కారణం నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనగా తెలుస్తోంది. నిర్మలమ్మ ప్రకటన ఇదే.. బడ్జెట్ ప్రసంగంలో నిర్మలమ్మ ఈసారి పాదరక్షలు, లెథర్ పరిశ్రమకు "ఫోకస్ ప్రొడక్ట్ స్కీమ్"ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకం ద్వారా రానున్న రోజుల్లో 22 లక్షల ఉద్యోగాల కల్పనతో పాటు రూ.4 లక్షల కోట్ల వ్యాపార టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే ఈ రంగం నుంచి లక్ష కోట్లకు పైగా విలువ చేసే వస్తువులను ఎగుమతి చేయాలని టార్గెట్ పెట్టుకుంది.

## కారుకు ఆ పేపర్స్ లేకుండా టోల్ గేట్ దాటితే ఆటోమేటిక్‌గా భారీ పెనాల్టీ..!!



దేశంలో రోజురోజుకూ వాహనచట్టాలను ఉల్లంఘిస్తున్న వ్యక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. ప్రజలను ప్రభుత్వాలు ఎన్నిసార్లు దీనిపై అప్రమత్తం చేసినప్పటికీ వాహనదారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావటం లేదు. ఇన్సూరెన్స్ విషయంలో అప్రమత్తంగా ఉండని పరిస్థితిపై ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళితే దేశంలో తొలిసారిగా ఒడిశా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పేపర్లు లేని వాహనదారులకు ఈపెనాల్టీలు అందించటానికి నిర్ణయించింది. దీనికోసం టోల్ ప్లాజాల వద్ద ఈ-డిటెక్షన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోంది. మొదటిసారి తప్పుచేసిన వ్యక్తులకు రూ.2,000 పెనాల్టీ విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే 3 నెలల వరకు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది. "బెంగళూరులో వణికిపోతున్న తెలుగు టెక్కీలు..! కొత్త రచ్చతో నిద్ర పట్టట్లే.. " ఒకసారి కంటే సార్లు ఇలా దొరికిన వాహనదారులపై రూ.4,000 పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. 1988 మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 146 ప్రకారం ప్రజా రహదారులపై నడిచే ప్రతి మోటారు వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండాల్సి ఉంది. వాస్తవానికి అనేక ప్రైవేట్, కమర్షియల్ వాహనాలు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లపై నడుస్తున్నాయి. దీని వల్ల రోడ్డు ప్రమాదాల బాధితులకు పరిహారం నిరాకరించబడుతుందని ఒడిశా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. అయితే కొత్త వ్యవస్థతో చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ లేని వారు ఏదైనా సంఘటన జరగడానికి ముందే ప్రతిదీ పొందేలా ఒడిశా ప్రభుత్వం నిర్ధారిస్తుంది. వాస్తవానికి ఈడిటెక్షన్ వ్యవస్థను బీహార్ రాష్ట్రంలోని 32 టోల్ ప్లాజాల్లో ఇలాంటి వ్యవస్థను ఉంచింది. దీని ద్వారా పొల్యూషన్ సర్టిఫికెట్లు లేని వాహనాలను గుర్తించటానికి వినియోగిస్తున్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్ లేదని గుర్తించిన వాహనాలకు రూ.10 వేలు పెనాల్టీ విధించబడుతోంది. ఈ వ్యవస్థలను ట్రయల్స్ కోసం ప్రవేశపెట్టినప్పుడు కేవలం 2 రోజుల్లోనే 5,000కి పైగా ఈ-చలాన్లు జారీ చేయబడినట్లు బీహార్ నివేదించింది. రానున్న రోజుల్లో ఈ వ్యవస్థను బీహార్ పాట్నా, ముజఫర్‌పూర్, భాగల్పూర్ సహా ఇతర స్మార్ట్ సిటీలకు విస్తరిస్తామని పేర్కొంది. దీనిని భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి వ్యవస్థను వాహన చట్టాలను ఉల్లంఘించే వాహనదారులపై ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది.

## ఎల్ఐసి కస్టమర్లు జాగ్రత్త.. ఈ మొబైల్ యాప్ మీ డబ్బును మింగేస్తుంది,

టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో ఆర్థిక మోసాలు కూడా అదే రీతిలో పెరిగాయి. వీటి వల్ల ఎక్కువగా మోసపోయేది కూడా సామాన్యులే. ప్రస్తుతం నేటి ప్రపంచంలో ఎన్నో రకాల మోసాలు ఎక్కడో ఓ చోట జరుగునే ఉన్నాయి, దీనివల్ల ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు రెండు నిమిషాల్లో మాయమవుతుంది. తాజాగా దినికి సంబంధించి ఎల్ఐసి కూడా మోసపూరితమైన యాప్‌ల గురించి ప్రజలను హెచ్చరించింది. ఎల్ఐసి జారీ చేసిన నోటీసు ఇండియా యాప్ అని చూపించే ఫేక్ యాప్‌ను మీరు ఉపయోగిస్తే లేదా చుసిన తమకు సమాచారం అందజేయాలని %హా×జ% ఇటీవల నోటీసు జారీ చేసింది, ఎల్ఐసి పేరుతో కనిపించే ఇలాంటి యాప్ నిజం కాదు. దీని వల్ల మీ డబ్బును కోల్పోయే అవకాశం ఉంది. ఈ కారణంగా ఇలాంటి మొబైల్ యాప్‌ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాము. దీనితో పాటు మీ అన్ని ట్రాన్సక్షన్ అఫీషియల్ వెబ్‌సైట్ సహాయంతో మాత్రమే చేయాలని లేదా డబ్బును డిజిటల్ యాప్ ద్వారా ట్రాన్సక్షన్ చేయాలని కూడా తెలియజేసింది. " ఎల్ఐసి గతంలో కూడా నోటీసు జారీ గత ఏడాది సెప్టెంబర్‌లో కూడా ఒక నోటీసు జారీ చేసింది.

## రెండు నగరాలకు బ్లాక్‌రాక్.. హైరింగ్ 1200, హైదరాబాదీలు గెట్ రెడీ..

అమెరికాలో కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాకతో ప్రస్తుతం జాబ్ మార్కెట్లో అనేక మార్పులు రాబోతున్నాయి. అనేక కంపెనీలు తమకు అవసరమైన నిపుణులను నేరుగా రిక్రూట్ చేసుకునేందుకు హెచ్1బి వీసాల పరిమితి ప్రభావాలు ఉన్నందున కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా సంస్థలు తమ అవసరాలను తీర్చుకునేందుకు ఇతర దేశాల్లో ఆఫీసుల విస్తరణ ప్రణాళికతో ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ బ్లాక్‌రాక్ తన వ్యాపారాన్ని ఇండియా కేంద్రంగా విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా ఏఐ సామర్థ్యాలను భారతదేశంలో విస్తరించాలని ప్లాన్ చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజర్ ఇందులో భాగంగా ముంబై, న్యూఢిల్లీకి సమీపంలోని గురుగ్రామ్‌లలో తన %అంబఎ% కేంద్రాల కోసం నియామకాలు చేపడుతోంది. ప్రస్తుత నియామకాలతో కంపెనీ భారతీయ ఉద్యోగుల సంఖ్య 3,500కి పెరుగుతుందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ విస్తరణ కారణంగా ఎక్కువ మంది డేటా సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు కలిగి ఉంటారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ బెంగళూరు ఐటీ హబ్ లో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్ కోసం కూడా ఉద్యోగుల నియామకాన్ని కొనసాగిస్తోంది. బెంగళూరులో దాదాపు 1500 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సమాచారం. అయితే దీనికి సంబంధించి రాయిటర్స్ నివేదికపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్ నేరుగా స్పందించలేదు.


## ప్రజలపై భారం వేయలేమన్న

# బాబు నిర్ణయం సమర్థనీయం

**రాష్ట్రాన్ని ఉపయోగించుకుంటున్న కార్పోరేట్లపై పన్నులు వేయాలి**

**అప్పడే రాష్ట్ర ఆర్థికస్థితి బలోపేతం అవుతుంది**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



విజయవాడ : 'ప్రపంచం మారుతుంది-చంద్రబాబు కూడా మారాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారనీ, వారిపై ఎలాంటి భారాలను వేయలేమని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని వాడుకున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలపై ట్యాక్సులను వేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు రాష్ట్రానికి బోలెడంత ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవాలన్నారు. బుధవారం ఉదయం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ..పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ముందుగా వచ్చిన ఆర్థిక సర్వే .. ప్రజల ఆర్థిక శక్తి పడిపోతుందని, ప్రజలిక భారాలను భరించగలిగే స్థితిలో లేరని తెలిపిందన్నారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, వారిక భారాలను భరించలేరన్న విషయాన్ని పార్లమెంటులో బ్జడెట్‌ను ప్రవేశపెట్టక ముందే చంద్రబాబు గుర్తించి ఉంటే బాగుండేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో పెట్టుబడులన్నీ వెనక్కు వెళ్లిపోతున్నాయన్నారు. షేరు మార్కెట్లు తగ్గిపోతున్నాయని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మాంద్యపు ప్రభావం నేడు భారతదేశంపై పడుతుందన్నారు. భారతదేశం అంతర్జాతీయ మార్కెట్‌లోకి వెళ్లి బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధిస్తుందని, 8 శాతం అభివృద్ధి సాధిస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలన్నీ భోగస్సేనన్నారు. కేవలం కార్పొరేట్ శక్తులకు బలాన్నివ్వడం కోసం చెబుతున్న మాటలే తప్ప ఎలాంటి వాస్తవం లేదన్న విషయాన్ని ఆర్థిక సర్వే తేటతెల్లం చేసిందని వివరించారు. ఇప్పుడు ప్రజలపై ఇక అదనపు భారాలు వేయలేమని చంద్రబాబు చెప్పారని, అయితే ప్రజలు అప్పుల భారాల్లో ఉన్నారని, అదనపు భారాలను భరించలేరని వామపక్షాలు ముందుగానే గత నవంబర్ నెలలోనే చెప్పినట్లు శ్రీనివాసరావు గుర్తు చేశారు. కానీ ఆ రోజుల్లో చంద్రబాబు మాట్లాడుతూ ? మామూలు స్టేట్ రోడ్లకు కూడా ట్యాక్స్ వేయాలని అన్నారని గుర్తు చేశారు. ఖజానా ఖాళీగా ఉందని, ఒక శాతం జిఎస్‌టి పెంచుతామని వీటన్నిటిపై సెంట్రల్‌కు ప్రతిపాదన కూడా వారు పంపారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఖజానానే ఖాళీగా ఉన్నప్పుడు? ప్రజల ఖజానా ఏమైనా నిండుగా ఉందా ? అని ప్రశ్నించారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు పెంచుతున్నారని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలపై భారం మోపారని విమర్శించారు. గతంలో ఎన్నడూ ఇలా వరుసగా 3 సార్లు జనాలపై ఇలా ట్రూఅప్ ఛార్జీలను వేయలేదని చెప్పారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, ట్రూ అప్ ఛార్జీలను ప్రజలు భరించలేరని గతంలోనే వామపక్షాలు స్పష్టం చేశాయన్న సంగతిని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించి ప్రజలపై భారాలు వేయలేము అని చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామ న్నారు. ప్రభుత్వ ఆస్తులమ్మి ఖజానాను నింపుకుంటామంటే దాన్ని ఏమాత్రం సమ్మతించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రావల్సిన వనరులున్నాయని, రూ.20 వేల కోట్లు ఇప్పటికే కేంద్రం ఏపీ రాష్ట్రానికి బకాయి ఉందని తెలిపారు. పోలవరానికి కేంద్రం కేవలం డ్యాం కట్టడానికి నిధులిస్తుంది కానీ పునరావాసానికి ఇవ్వడం లేదని చెప్పారు. 2013 చట్టం ప్రకారం ? పునరావాసానికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు నిధులను రెన్యువల్ చేస్తున్నారు కానీ పునరావాసానికి మాత్రం పదేళ్ళనాటి పద్ధతినే అనుసరించడం న్యాయం కాదన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ పునరావాసాన్ని అప్‌డేట్ చేసి రూ.10 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని, వారికి ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు, ఆదివాసీలకు ఇవ్వాల్సిన పూర్తిస్థాయి భద్రతను ఇస్తేనే పోలవరం పూర్తవుతుందని, పునరావాసం పూర్తవుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కేంద్రం నుండి రావల్సిన రెవెన్యూ లోటు భర్తీ, కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు, చట్ట ప్రకారం రాష్ట్రానికి రావల్సిన ప్యాకేజీలను, ప్రత్యేక హోదాను సాధించాలని కోరారు. రాష్ట్రంలో కడప ఉక్కు ఫ్యాక్టరీని బలపరిస్తే ప్రజలకు ఉపాధి దొరుకుతుందని, కొనుగోలు శక్తి పెరుగుతుందని, అప్పుల నుండి కోలుకుంటారని అన్నారు. డీఎస్సీ సీట్లు భర్తీ చేయాలన్నారు. ప్రజలపై అదనపు భారాలను వేయబోమని చెప్పడమే కాదు కానీ ప్రజల ఆదాయ మార్గాలను పెంచే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని శ్రీనివాసరావు కోరారు. కేంద్రంతో పోరాడి రాష్ట్రానికి రావల్సిన నిధులన్నిటినీ తీసుకురావాలని ఆశించారు. .ప్రజలపై కాదు సెలక్టివ్ కార్పొరేట్లపై పన్ను భారం పెంచాలని అన్నారు. జిఎస్‌టి పెంచి సామాన్యులపై భారం పెంచవద్దని అన్నారు. రాష్ట్ర వనరులను వాడుకుంటున్న కార్పొరేటర్లు ఎందుకు మనకు డబ్బివ్వరని నిలదీశారు. అమెరికాతో సహా ప్రపంచ దేశాలన్నీ ప్రభుత్వ రంగాలను బలపరుచుకుంటున్నాయని తెలిపారు. కమ్యూనిస్టులు కాదు.. చంద్రబాబు నాయుడు మారాలని చెప్పారు. ఇది 2000 వ సంవత్సరం కాదని, నేడు ఎకానమీ గ్రీనరీగా లేదని అన్నారు. సంక్షోభంలో ఉన్న ప్రపంచం పరుగెత్తుకొచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టబోరన్న సంగతి చంద్రబాబు గుర్తించాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవడమే ప్రధాన కర్తవ్యమన్నారు. కమ్యూనిస్టు దేశాలు డెవలప్ అవుతున్నాయని, పలు దేశాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని, ప్రపంచం మారుతుందని చంద్రబాబు గుర్తించాలన్నారు. దానికనుకూలంగా విధానాలను మార్చుకోవాలని సూచించారు. విజన్ 2047 ఆకాశంలో మబ్బులాంటిదని, మబ్బులను చూసి ముంతలో నీళ్లను పారబోసుకోకూడదని చెప్పారు. ఏపీలోని పెట్టుబడిదారులు వేరే దేశాల్లో పెట్టుబడులు పెట్టడం కంటే మన రాష్ట్రంలోనే పెట్టుబడులు పెట్టేలా చేయాలని కోరారు. మన రాష్ట్రంలో సంపాదించిన సొమ్మును వారు విదేశాల్లో ఎలా పెడతారు ? అని ప్రశ్నించారు. దేశ భక్తి ప్రజలకేనా ? పెట్టుబడిదారులకు లేదా ? అని అడిగారు. విదేశాల్లో తాకట్టు పెట్టడానికా దేశ భక్తి ? ప్రజల కోసం-దేశాభివృద్ధి కోసమా దేశ భక్తి ? చెప్పాలని నిలదీశారు. ఇక్కడ పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి ఇతర దేశాలకు పంపడం శోచనీయమన్నారు. ప్రజలపై ఎలాంటి భారాలను వేయబోనని చెప్పిన సీఎం చంద్రబాబు ? దాంతోపాటు ప్రకృతి వనరులను కాపాడాలని, కార్పొరేట్లపై భారం వేసి ఆ రాయితీలను ప్రజలకు ఇవ్వాలని అన్నారు. అప్పుడు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ఉపాధి పెరుగుతుందని, అప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## మళ్లీ అధికారం ఇక వైసిపిదే

**30 ఏళ్లపాటు మనకుతిరుగు లేదు**

**కార్యకర్తలకు జగన్ భరోసా**

అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు. అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. సంఖ్య బలం లేకుండా ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్.. ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్.. అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అదీకూడా ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన ఆయన.. సీఎం కాగానే మాటతప్పి మడం తిప్పేశారు.

## గడపడగపకు కార్యక్రమం నిలిపివేత

అమరావతి : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ప్రణాళికా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పార్టీ తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వైకాపా.. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసింది. ఎన్నికలకు ఏడాది ముందు ఈ కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల విభాగం చర్యలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## తెలంగాణలో అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ : తెలంగాణలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఫిబ్రవరిలోనే వేసవిని తలపించేలా ఎండలు మండుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో తేమ శాతం తగ్గడంతో ఎండలు పెరిగాయని.. 32 నుంచి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపింది. హైదరాబాద్, నిజామాబాద్, హనుమకొండ, మెదక్ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యాయని వెల్లడించింది. మరో వారం రోజులపాటు ఈ ఉష్ణోగ్రతలు ఇలాగే కొనసాగుతాయని.. ఆ తర్వాత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.


## ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్

**పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై వివరణ**

**రాష్ట్రంలో 20లక్షల ఉదయోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం**

**మీడియాతో మాట్లాడుతూ లోకేశ్ వెల్లడి**



న్యూఢిల్లీ : రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.. 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం అని వివరించారు. ఇకపోతే కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుంద న్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వం తరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళ్తుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో ఇతర మతాచారాలు పాటించేవారిని తప్పించడం సాధారణమనని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తాం. ఫీడ్ బ్యాంక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశా. ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా దెబ్బతింది. వైకాపా పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు తగ్గారు. ఐదేళ్లలో 45 లక్షల నుంచి 32 లక్షలకు పిల్లలు తగ్గిపోయారు' అని లోకేశ్ వివరించారు.

## కేంద్రమంత్రుల వ్యాఖ్యలు దారుణం

న్యూఢిల్లీ : కేరళను నిరంతరం ఎగతాళి చేస్తున్న కేంద్ర సహాయ మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రానికి కి చెందిన వామపక్ష ఎంపీలు పార్లమెంటు ముందు నిరసన తెలిపారు. సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడానికి ఇష్టపడకపోతే, ఆయనను మంత్రిత్వ శాఖ నుండి తొలగించాలి. సీపీఐ-ఎం లోక్‌సభ నాయకుడు కె. రాధాకృష్ణన్, రాజ్యసభ ఉప నాయకుడు జాన్ బ్రిట్టాస్ నిరసనకు నాయకత్వం వహించారు. గిరిజన సంక్షేమ శాఖను అగ్రవర్ణాలకు ఇవ్వాలన్న సురేష్ గోపి వ్యాఖ్యను కూడా వామపక్ష ఎంపీలు నిరసించారు. కేరళ తరపున మాట్లాడాల్సిన కేంద్ర మంత్రులు నిరంతరం కేరళను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కె.రాధాకృష్ణన్ అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపరిచే ప్రణాళికాబద్ధమైన చర్యల్లో కేరళకు చెందిన కేంద్ర మంత్రులు కుట్ర పన్నుతున్నారు. సురేష్ గోపి వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధమని రాజీనామా చేయాలని రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు.

## అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

**కుదేలవుతున్న పౌల్ట్రీ పరిశ్రమ**

**చికెన్ లవర్స్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక**

విజయవాడ : ఏపీలో అంతుచిక్కని వ్యాధితో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ పరిశ్రమ దిక్కుతోచని స్థితిలో పడింది. అంతుచిక్కని వైరస్ బారిన పడి నెలరోజుల్లోనే సుమారు 4 లక్షలకు పైగా కోళ్లు మరణించినట్లు తెలుస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో 450 వరకు పౌల్ట్రీలు ఉండగా, 15 రోజుల్లోనే లక్షల్లో కోళ్లు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ వల్ల సగటున కోడికి రూ.300 వరకు నష్టం వస్తోందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. కోళ్ల మరణాలకు కారణాలపై అధికారులు సైతం అంచనాకు రాలేకపోతున్నారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని, నివేదిక రావాల్సి ఉందని అంటున్నారు అధికారులు. అంతవరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అప్పటికప్పుడే కుప్పకూలి చనిపోతుండటంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందు తున్నారు. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్ల మరణాలు సాధారణమే అయినప్పటికీ ఈ రేంజ్ లో మరణాలు సంభవించటం పౌల్ట్రీ రైతులను కలవరపెడుతోంది.. అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు. రోజురోజుకీ కోళ్ల మరణాల సంఖ్య పెరుగుతుండటంతో వినియోగదారులు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. చికెన్ కు గిరాకీ తగ్గటంతో అటు వ్యాపారులు, అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో పౌల్ట్రీ రైతులు సతమతం అవుతున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టి పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

**వైద్యుల సూచన మేరకు విశ్రాంతి**

అమరావతి : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది. ఈ వ్యాధి ఎక్కువ ముదిరితే చేతికి సంబంధించిన కండరాలు కృశించి పోయే అవకాశం ఉంది. దీనివల్ల రక్తసరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. చేతుల్లో స్పర్శ తగ్గడం, ఆందోళన పడటం, బలహీనంగా ఉండటం, తరచూ తలనొప్పితో బాధపడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్రమంగా జీవన్మరణ సమస్యగా కూడా మారవచ్చు.

## నెరవేరిన ఉత్తరాంధ్ర వాసులు కల

**విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్**

**విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు**

**కేంద్ర నిర్ణయంపై ఎంపి శ్రీభరత్ హర్షం**

న్యూఢిల్లీ : ఉత్తరాంధ్ర వాసులకు కేంద్రం పండగలాంటి వార్త చెప్పింది. విశాఖపట్నం రైల్వే డివిజన్, విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఎన్నో ఏళ్ల తరవాత ఇలా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది. విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించింది. కూటమి ప్రభుత్వం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని కేంద్రం తాజా ఉత్తర్వులు విడుదల చేసింది. వాల్తేర్ డివిజన్ పేరును విశాఖపట్నం డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు రిలీజ్ అయ్యాయి. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు రానున్నాయి. రాయగడ రైల్వే డివిజన్ పరిధిని కూడా ఖరారు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ డివిజన్‌లో 410 కిలోమీటర్లు పరిధిని చేర్చారు రైల్వే అధికారులు. కొండపల్లి - మోటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌గా మారుస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఎన్నో రోజులుగా ఉత్తరాంధ్ర వాసులకు చిరకాల వాంఛగా ఉన్న సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని నిర్ణయించడంతో పాటు విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో పాటు విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 410 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్చింది కేంద్రం. విశాఖ డివిజన్ పరిధిలో ఏయే మార్గాలను చేరుస్తున్నారనే విషయాన్ని కూడా వెల్లడించింది కేంద్రం. అదే విధంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను మార్చారు. విశాఖ రైల్వే డివిజన్‌లో పలాస నుంచి విశాఖపట్నం దువ్వాడ, కూలేరు నుంచి విజయనగరం, నవపాడు జంక్షన్ వరకు.. సింహాచలం నార్త్ నుంచి దువ్వాడ బైపాస్ వరకు.. వడ్లపూడి నుంచి దువ్వాడ-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వరకు రైల్వే ట్రాక్ మొత్తం విశాఖ రైల్వే డివిజన్‌లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. రాయగడ రైల్వే డివిజన్‌లోని కొన్ని మార్గాలను విశాఖపట్నం రైల్వే డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. రెండు డివిజన్ల పరిధిని ఖరారు చేశారు. విశాఖ రైల్వే డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేయడంతో సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి దాన్ని మార్చేశారు.



# కొంపముంచుతున్న ఏఐ

## మాధవన్‌కు అనుష్క ఫోన్

వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

# పెళ్లైన రెండు నెలలకే భర్తకు కీర్తీసురేష్ షాక్

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది. కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అ యితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.





# ఒక్క కిస్ కోసం 37 టేక్‌లు

సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషగేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానన్నారు. అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.

# హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయలు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.






# త్వరలో ప్రేక్షకుల ముందుకు మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com